

TGTEL/2026/A1889

# హైదరాబాద్ మిర్రర్

ప్రతి ఉదయం.. జన హృదయం

ఎడిటర్ & పబ్లిషర్ : మాకం గంగాధర్ సంపుటి : 01 సంచిక :85 గురువారం 25 జూన్ 2026 వెల : 5/-

Circulation : Hyderabad, Rangareddy, Nalgonda, Yadadri Bhuvanagiri, Suryapet, Mahabubnagar, Khammam, Nizamabad, Sangareddy, Adilabad



## నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిని
# క్షమించం



- సర్ ప్రక్రియపై అప్రమత్తం కండి
- పార్టీకోసం పనిచేయని వారిని వదులుకుంటాం
- సర్‌తో బిజెపి రాజకీయ కుట్రలకు తెరతీస్తోంది
- జూమ్ మీటింగ్‌లో సిఎం రేవంత్ ఘాటు హెచ్చరిక

హైదరాబాద్,జూన్24(హైదరాబాద్ మిర్రర్) :

ఎస్ఐర్ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించే నాయకులను క్షమించే ప్రసక్తి లేదని, పనిచేయకుండా పార్టీకి నష్టం కలిగిస్తామంటే చూస్తూ ఊరుకోం అని సీఎం రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. పని చేయని వారికి 10 రోజుల సమయం ఇచ్చి చూస్తాం.. లేకుంటే వారి స్థానంలో మరొకరిని నియమిస్తామని స్పష్టం చేశారు. ఎస్ఐఆర్‌పై సర్పంచ్‌లతో గ్రామాల్లో ప్రచారం చేయించాలని సూచించారు. తెలంగాణలో గురువారం నుంచి ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం ఎస్ఐఆర్ ప్రారంభం కానుండడంతో కాంగ్రెస్ పార్టీ అప్రమత్తమైంది. ఈ సందర్భంగా నిర్వహించిన జూమ్ మీటింగ్‌లో.. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ముఖ్యమంత్రి, ఏఐసీసీ ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జులు పాల్గొన్నారు.



## ఇచ్చిన హామీలు అమలు చేస్తూ
# పోతున్నాం

### బిఆర్ఎస్ నేతల మాటలు నమ్మితే అధోగతే

- ఆ నలుగురూ దేశం మీద పడి దుష్ప్రచారాలు
- ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి కుటుంబానికి సంక్షేమం
- మీడియా సమావేశంలో మంత్రులు భట్టి, తుమ్మల

ఖమ్మం,జూన్24(హైదరాబాద్ మిర్రర్) :

కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమ ప్రభుత్వమని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చారని విమర్శించారు. ఆనాడు జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరమ్మ హయాంలో నిర్మించిన ప్రాజెక్టులు నేటికీ చెక్కుచెదరలేదని గుర్తుచేశారు.బుధవారం వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రైతు ఆశీర్వాద సభ సన్నాహక సమావేశం నిర్వహించారు.



## కోల్‌కతాలో భారీ అగ్నిప్రమాదం..
# కుప్పకూలిన గోదాం..
### శిథిలాల కింద 40 మంది

జూన్24(హైదరాబాద్ మిర్రర్)

కోల్‌కతా లోని తారాతలా ఏరియా లో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. దాంతో నిర్మాణంలో ఉన్న మూడంతస్తుల గోదాం కుప్పకూలింది. ఈ ప్రమాదంలో ముగ్గురు కార్మికులు మృతిచెందారు. శిథిలాల కింద మరో 40 మందికిపైగా చిక్కుకున్నారు. ఈ 40 మందిలో ఇప్పటివరకు 10 మందిని రెస్క్యూ టీమ్స్ రక్షించాయి.మిగతా 30 మందిని రక్షించేందుకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. గోదాం నిర్మాణంలో భారీ ఇనుప స్తంభాలు వాడటంతో సహాయక చర్యలు ఆటంకం ఏర్పడుతుందని నిపుణులు అంటున్నారు. అంతకుముందు ప్రమాదం జరగగానే స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. దాంతో పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది కలిసి హుటాహుటిన ఘటనా ప్రాంతానికి చేరుకున్నారు.

## కర్నాటక దురాగతాలను అడ్డుకోకుంటే
# మళ్లీ పోరాటం తప్పదు

### తుంగభద్ర జలాల్లో తెలంగాణకు అన్యాయం

- కర్నాటక అక్రమ ప్రాజెక్టులతో పాలమూరు ఎడారి
- ఆర్డీఎస్, తుమ్మిళ్ల, భీమా ప్రాజెక్టుల ప్రయోజనాలు కాపాడాలి
- నీటి వాటాల కోసమే తెలంగాణ పోరాడి గెలిచింది
- సిఎం రేవంత్‌కు హరీష్ రావు బహిరంగ లేఖ

హైదరాబాద్,జూన్24(హైదరాబాద్ మిర్రర్) :



తుంగభద్ర జలాల్లో తెలంగాణ హక్కులను తాకట్టు పెట్టే కుట్రలను తక్షణమే విరమించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాజీ మంత్రి టి. హరీశ్ రావు స్పష్టం చేశారు. తుంగభద్రపై కర్ణాటక అక్రమ ప్రాజెక్టులను అడ్డుకుని ఆర్డీఎస్, తుమ్మిళ్ల, భీమా ప్రాజెక్టుల ప్రయోజనాలను కాపాడాలని సీఎంకు ఆయన సూచించారు. ఈ మేరకు బుధవారం సీఎం రేవంత్ రెడ్డికి రాసిన లేఖను హరీశ్ రావు విడుదల చేశారు. 'సమైక్య పాలనలో తెలంగాణకు జరిగిన అతిపెద్ద అన్యాయాల్లో నీళ్ల దోపిడీ ఒకటన్నారు. కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు రావాల్సిన వాటాను దశాబ్దాల పాటు దోచుకోవడంతో లక్షల ఎకరాలు బీడు భూములుగా మారాయి. ఆ అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నాం. రాష్ట్రం ఏర్పడిన తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం గోదావరి, కృష్ణా జలాలను తెలంగాణ భూములకు మళ్లించి కరవును పారద్రోలి, పాలమూరు వంటి వలసల జిల్లాలను పచ్చని పంటలతో కళకళలాడేలా చేసిందన్నారు.



# నల్లగొండకు సిటీ బస్సు సర్వీసులు

### లాంఛనంగా ప్రారంభించిన మంత్రి కోమటిరెడ్డి

నల్లగొండ,జూన్24(హైదరాబాద్ మిర్రర్) :

నల్లగొండలో సిటీ బస్సు సేవలను రాష్ట్ర రోడ్డు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రారంభించారు. పట్టణం లోని మహిళలు షాపింగ్, ఇతర అవసరాల కోసం రాకపోకల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారి సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని సిటీ బస్సు సేవలను ప్రారంభించినట్లు తెలిపారు. అలాగే మెడికల్ కాలేజీ విద్యార్థులు ఆస్పత్రికి చేరుకోవడానికి ఆటోలపై ఆధారపడాల్సి వచ్చేదని, ఇకపై వారు సిటీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించే అవకాశం ఉంటుందని చెప్పారు. బుధవారం కోటి 20 లక్షల రూపాయలతో చేపట్టనున్న నల్లగొండ ఆర్టీసీ బస్టాండ్ విస్తరణ, ఆధునికీకరణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా తొలుత 2 సిటీ బస్సులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..

## కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో
# ఆగమైన రాష్ట్రం

- రేవంత్‌రెడ్డి రెగ్యులర్ సీఎం కాదు
- కెసిఆర్ రావాలని ప్రజలు కోరుకుంటున్నారు
- జిల్లా ప్రాజెక్టులపై మంత్రుల నిర్లక్ష్యం
- సత్తుపల్లి పర్యటనలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్



ఖమ్మం,జూన్24(హైదరాబాద్ మిర్రర్) :

రేవంత్‌రెడ్డి రెగ్యులర్ సీఎం కాదని.. రెన్యువల్ సీఎం అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు సెటైర్లు వేశారు. కేసీఆర్ మళ్లీ అధికారంలోకి రావాలని రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. కాంగ్రెస్ గెలిస్తే రాష్ట్రం ఆగమవుతుందని కేసీఆర్ అనాడే చెప్పారని అన్నారు. బీఆర్ఎస్ ఓటమితో రాష్ట్రం నష్టపోయిందని చెప్పుకొచ్చారు. సీఎం రేవంత్‌రెడ్డి 72సార్లు ఢిల్లీ వెళ్లి ఏం సాధించారని ప్రశ్నించారు. బుధవారం సత్తుపల్లిలో కేటీఆర్ పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు.



## రైతుబంధు విషయంలో
# మరోసారి దగా

- కుసుమ్ పథకంలో వేయికోట్ల మోసం
- సిఎం రేవంత్ తీరుపై మండిపడ్డ జగదీశ్ రెడ్డి

హైదరాబాద్,జూన్24(హైదరాబాద్ మిర్రర్) :

రైతుబంధు విషయంలో మరోసారి మోసం చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్ధంగా ఉన్నారని బీఆర్ఎస్ నాయకుడు, మాజీ మంత్రి జగదీష్ రెడ్డి ఆరోపించారు. బుధవారం ఆయన తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవహారంపై విరుచుకుపడ్డారు. వానా కాలం రైతుబంధు వేస్తామని కొత్త డ్రామా మొదలుపెట్టారని విమర్శించారు. యాసంగి మీ తాత ఇస్తాడా? అంటూ చురకలు అంటించారు.కేసీఆర్ హయాంలో ఇచ్చిన రైతు బంధును సక్కగా ఇచ్చినా కూడా రూ.30 వేల కోట్లు ఇంకా తెలంగాణ రైతులకి బాకీ ఉన్నావని విమర్శించారు. తెలంగాణ రైతులు రేవంత్ రెడ్డి మోసాలను గమనించాలని కోరారు. రాష్ట్రంలో ప్రస్తుతం కొనసాగుతున్న సర్ కార్యక్రమం ముగిసిన తరువాత ఎన్నికలకు వెళ్లనున్న దృష్ట్యా వానాకాలం రైతు బంధు వేస్తామని నాటకాలాడుతున్నారని, వానాకాలం, యాసంగి కాలం ఇవ్వాల్సిన బాకీని ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి బ్యాంకును కూడా బ్లాక్ మెయిల్ చేసే మొనగాడని ఆరోపించారు

## తెలంగాణ ఆత్మను ప్రతిబింబించే మహోత్సవం బోనాల పండుగ

- గతంలో ఒకే కార్పోరేషన్ పరిధిలో ఆషాఢ బోనాలు
- ఈ యేడు మూడు కార్పోరేషన్ల పరిధిలో నిర్వహణ
- అన్ని శాఖలు సమన్వయంతో బోనాలను విజయవంతం చేయాలి
- భక్తులకు సౌకర్యాల కల్పనతో పటిష్ట చర్యలు చేపట్టాలి
- ఆషాఢమాస బోనాల సమన్వయ సమావేశంలో మంత్రి కొండా సురేఖ
- బోనాల ఉత్సవాల నిర్వహణకు రూ. 20 కోట్లు కేటాయింపు

- మిగతా 2లో...



మొదటిపేజీ తరువాయి

# నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిని క్షమించం

ఎస్ఐఆర్ పక్రియలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జులు, బూత్ స్థాయి నాయకులు అప్రమత్తంగా వ్యవహరించాలని మహేశ్ కుమార్ గౌడ్ సూచించారు. ఓటర్ల హక్కులను కాపాడటంలో పార్టీ శ్రేణులు కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ఓటరు జాబితా సవరణలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని, దేశవ్యాప్తంగా భాజపా రాజకీయ వ్యూహాలను గమనించాల్సిన అవసరం ఉందన్నారు. అయితే సర్ విషయంలో సీరియస్‌గా లేకపోవడం పట్ల పలువురు ఎమ్మెల్యేలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నిసార్లు చెప్పినా వినడం లేదని ఆగ్రహం చెందారు సర్ పేరిట బీజేపీ కుట్ర చేస్తోందని.. అప్రమత్తంగా లేకపోతే ఇబ్బందులు తప్పవన్నారు. ఎమ్మెల్యేలు నియోజకవర్గంలోనే ఉంటూ మానిటరింగ్ చేయాలని ఆదేశించారు. తనకి ఒక నియోజకవర్గం కేటాయిస్తే వెళ్లి పనిచేస్తానని ఈ సందర్భంగా సీఎం అన్నారు. ఎమ్మెల్యేలు తీరు మారితే ఒకే అని.. వారం రోజుల్లో తీరు మారకపోతే ఎమ్మెల్యేల స్థానంలో యాక్టివ్‌గా ఉన్న మరోవ్యక్తిని ఇన్‌ఛార్జిగా నియమిస్తామని సీఎం స్పష్టం చేశారు. పార్టీ కోసం పనిచేయని వాళ్లు పార్టీకి అవసరం లేదని తేల్చిచెప్పారు. సర్ విషయంలో ఎవరినీ ఉపేక్షించేది లేదన్నారు. పార్టీలో ఏ పదవిలో ఉన్నా సర్ విషయంలో గ్రౌండ్ లెవల్‌కు వెళ్లి పనిచేయాల్సిందే అని అన్నారు. 'ఎవరెవరు పని చేయడం లేదో నా దగ్గర రిపోర్ట్ ఉంది. పద్ధతి మార్చుకోకపోతే వచ్చే మీటింగ్‌లో పేర్లు చెప్పాల్సి వస్తుంది. పేర్లు చెప్పించుకునే పరిస్థితి తెచ్చుకోవద్దని అన్నారు. ఇన్‌ఛార్జి మంత్రులు కూడా బాధ్యత తీసుకోవాలని.. పనిచేయకపోతే ఇన్‌ఛార్జి మంత్రులను కూడా మారుస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. పశ్చిమ బెంగాల్‌లో ఓట్ల నిర్వహణ విషయంలో జరిగిన పరిణామాలను పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ప్రస్తావించారు. తమకు అనుకూలంగా ఉన్న ఓట్లను తొలగించే ప్రయత్నాలు జరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. లౌకికవాద ఓట్లను లక్ష్యంగా చేసుకుని కుట్రలు జరిగే ప్రమాదం ఉందని, ప్రతి అర్హత కలిగిన ఓటు జాబితాలో ఉండేలా పార్టీ శ్రేణులు చర్యలు తీసుకోవాలన్నారు. బూత్ లెవల్ ఏజెంట్లు అత్యంత కీలకంగా పని చేయాలని సూచించారు. సర్ పక్రియలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోన్న ఎమ్మెల్యేలపై ఫైర్ అయ్యారు. ఈ విషయంలో చాలా మంది ఎమ్మెల్యేలకు వార్నింగ్ ఇచ్చారు. ఇప్పటికైనా తీరు మారాలని సూచించారు. ప్రతి ఓటునూ కాపాడుకోవాలని ఆదేశించారు. లౌకికవాదుల ఓట్ల తొలగింపు కుట్ర జరుగుతోందన్నారు. గద్వాల, మల్కాజిగిరి, భువనగిరి, నిజామాబాద్‌లో వీక్‌గా ఉన్నామని చెప్పారు. మెజారిటీ ఎమ్మెల్యేలు ఈ కార్యక్రమాలకు దూరంగా ఉండడం సబబు కాదని మహేష్ గౌడ్ పేర్కొన్నారు. ఓటు హక్కు రాజకీయాల కోసం మాత్రమే కాదని మీనాక్షి నటరాజన్ అన్నారు. జూమ్ మీటింగ్‌లో మాట్లాడుతూ.. మనిషికి ఆక్సిజన్ ఎంత అవసరమో ఓటు



హక్కు అంతే అవసరమన్నారు. ఓటు అనేది ప్రతి మనిషికి సోషల్ స్టేటస్ అని చెప్పుకొచ్చారు. ఎంతో కష్టపడితే ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఓటు హక్కు వచ్చిందని తెలిపారు. ఓటు హక్కును కాపాడవలసిన బాధ్యత అందరిది అని మీనాక్షి నటరాజన్ వెల్లడించారు. జూమ్ మీటింగ్‌లో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, పార్లమెంట్, అసెంబ్లీ ఇన్‌ఛార్జిలు పాల్గొన్నారు.

# డ్రగ్స్ నిషేధానికి ప్రతి ఒక్కరూ నడుం బిగించాలి

## ఒలంపిక్ రన్ ప్రారంభించిన మెదక్ ఎంపి రఘునందన్ రావు

సిద్దిపేట,జూన్24(హైదరాబాద్ మిర్రర్) :

డ్రగ్స్ నిషేధానికి ప్రతి జూన్ 23వ తేదీన ఒలింపిక్ డేను నిర్వహిస్తున్నామని మెదక్ బీజేపీ ఎంపీ రఘునందన్ రావు వ్యాఖ్యానించారు. నశా ముక్త భారత్ కింద మళ్లీ ఈ ర్యాలీ చేపడుతున్నామని పేర్కొన్నారు. బుధవారం సిద్దిపేట పట్టణంలో డిగ్రీ కళాశాల మైదానంలో ఒలింపిక్ రన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎంపీ రఘునందన్ రావు పాల్గొని మాట్లాడారు. ఈ రన్‌లో పాల్గొంటున్న ప్రతి ఒక్కరికీ ఒలింపిక్ దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు. పిల్లలను ఎండలో ఉంచడానికి తల్లిదండ్రులు ఇబ్బంది పడుతున్నారని చెప్పుకొచ్చారు. డీ విటమిన్ కోసం ఒక ట్యాబ్‌లెట్ వేస్తున్నారు కానీ ఎండలో మాత్రం ఉంచట్లేదని తెలిపారు. యోగాతో ఆరోగ్యంగా ఉంటారని వివరించారు. యోగా చేయడం ప్రతి ఒక్కరూ అలవాటు చేసుకోవాలని ఎంపీ రఘునందన్ రావు పిలుపునిచ్చారు. స్కూల్ యాజమాన్యాలు విద్యార్థులకు యోగా నేర్పించాలని సూచించారు. ఒలింపిక్స్ క్రీడలను తాము చిన్నపుడు చూసేదని.. ఇండియాకి ఎన్ని కప్పులు వచ్చాయో అని తెలుసుకునే వాళ్లమని అన్నారు. ఎప్పుడు కూడా చైనా ఒలింపిక్స్‌లో మొదటగా వచ్చేదని.. మనం మాత్రం కింది స్థానంలో ఉండే వాళ్లమని వెల్లడించారు. నరేంద్రమోదీ ప్రధాని అయిన తర్వాత క్రీడలను ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. తల్లిదండ్రులు పిల్లలకు క్రీడలు అలవాటు చేయాలని ఎంపీ రఘునందన్ రావు సూచించారు. స్వామి వివేకానంద చెప్పినట్లుగా మన దేశానికి కావాల్సింది భగవద్గీత పుస్తకాలు కాదని.. క్రీడా మైదానాలు కావాలని అన్నారు. మన దేశంలో ఉన్నా క్రీడాకారులను స్ఫూర్తిగా తీసుకొని యువత ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. సిద్దిపేటకు ఇంత పెద్ద గ్రౌండ్ ఉండటం చాలా అదృష్టమని.. విద్యార్థులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు ఆటలకు ప్రాధాన్యం ఇవ్వాలని ఎంపీ రఘునందన్ రావు పేర్కొన్నారు.

మొదటిపేజీ తరువాయి

# ఇచ్చిన హామీలు అమలు చేస్తూ పోతున్నాం

ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు పది సంవత్సరాలలోనే కుంగిపోయిందని భట్టి విమర్శించారు. కేసీఆర్ చేసిన అప్పులను కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డీతో చెల్లిస్తోందన్నారు. తండ్రి, కొడుకు, అల్లుడు, కూతురు మాయమాటలతో రాష్ట్రంలో తిరుగుతున్నారని.. ప్రజలు నమ్మవద్దన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రెండున్నర సంవత్సరాల కాలంలో ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చుతూ వచ్చామని తెలిపారు. కోటి పది లక్షల కుటుంబాలకు ఉచితంగా సన్నబియ్యం అందిస్తున్నామని ఉపముఖ్యమంత్రి తెలిపారు. ప్రతి కుటుంబానికి 10 లక్షల రూపాయల ఆరోగ్య బీమా ఇస్తున్నామన్నారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, నిరుపేదలకు 22 వేలకోట్ల రూపాయలతో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించామని చెప్పారు. రైతు రుణమాఫీ, రైతుభరోసా కింద వేలకోట్ల రూపాయలు చెల్లించామని తెలిపారు. మహిళల ఉచిత బస్సుకు 13వేల కోట్ల రూపాయలు చెల్లించామన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం ప్రవేశపెట్టిన 'సర్' ప్రమాదకరమైందని అన్నారు. బూత్ లెవల్ ఏజెంట్లు ఓటు హక్కుపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఓటు హక్కు ఎంతో విలువైనదన్నారు. పోలింగ్ సిబ్బందికి సమగ్రమైన సమాచారం అందించాలన్నారు. జూన్ 30వ తేదీన మధిర నియోజకవర్గం చింతకాని మండలం జగన్నాధపురంలో జరిగే రైతు ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. రెండున్నర సంవత్సరాల కాలంలో రైతు భరోసాకు 36 వేల కోట్ల రూపాయలు అందించిన ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వానిది అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రైతులు పండించిన వరి, మొక్కజొన్న పంటలకు గిట్టుబాటు ధర కల్పించి రైతులను ఆదుకున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి రైతులకు అవసరమైన ఎరువులను అందించామని చెప్పారు. ఈ నెల 30వ తేదీన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో జరిగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు ఆశీర్వాద సభను విజయవంతం చేయాలన్నారు. రైతులను ఆదుకోవడంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విమర్శించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాలోత్ రాందాసు నాయక్, రాష్ట్ర కళల సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా అధ్యక్షుడు నూత సత్యనారాయణ, సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గా ప్రసాద్ పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

# కర్నాటక దురాగతాలను అడ్డుకోకుంటే మళ్లీ పోరాటం తప్పదు

అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ జల హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యతను విస్మరించి, రాష్ట్ర ప్రయోజనాలను పక్క రాష్ట్రాల వద్ద తాకట్టు పెట్టే ప్రమాదకరమైన విధానాలను అవలంబిస్తోంది. నదుల అనుసంధానం పేరుతో గోదావరి జలాలను తమ రాష్ట్రానికి మళ్లించే ప్రయత్నం చేస్తున్న ఆంధ్రప్రదేశ్‌కు పూర్తి సహకారం అందిస్తున్న మీరు, ఇప్పుడు తుంగభద్రపై కర్ణాటక ప్రభుత్వం చేపడుతున్న అక్రమ ప్రాజెక్టుల విషయంలో కూడా అదే ద్రోహ బుద్ధితో వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. పాలమూరు బిడ్డనని చెప్పుకునే మీరు, అదే ప్రాంతంలోని రైతాంగం భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. తుంగభద్రపై కర్ణాటక నిర్మిస్తున్న కురిడి , చిక్కాలపర్వి, చిక్కాలమంచి బ్రిడ్జ్-కమ్-బరాజ్‌లకు మీ ప్రభుత్వం సమ్మతి తెలిపిందా? 2025 జులై 18న కొడంగల్ లిఫ్ట్‌కు కర్ణాటక ఎన్‌వోసీ ఇవ్వడం వెనుక జరిగిన మతలబు ఏమిటి? ఏడాది కాలంగా కర్ణాటక అక్రమ నిర్మాణాలపై అభ్యంతరం చెప్పలేదంటే పరోక్షంగా వాటికి మీరు అనుమతించినట్లేనా? తెలంగాణ నీటిని కర్ణాటకకు తాకట్టు పెట్టే అధికారం మీకు ఎవరు ఇచ్చారని నిలదీసారు. రాజోలిబండ డైవర్షన్ స్కీమ్ (ఆర్డీఎస్) ఎగువన కర్ణాటక చేపడుతున్న కురిడి ఎత్తిపోతల పథకం చిక్కాల పర్వి, చిక్కాలమంచి బ్యారేజీలు పూర్తయితే ఆర్డీఎస్‌కు రావాల్సిన ప్రవాహాలు తీవ్రంగా తగ్గిపోతాయన్న విషయం మీకు తెలియదా? రాయచూర్ జిల్లాలో 2 టీఎంసీల నీటిని తరలించే కురిడి ఎత్తిపోతల పథకాన్ని రూ.85 కోట్లతో కర్ణాటక అక్రమంగా నిర్మిస్తున్నంటే ఎందుకు అడ్డుకోవడం లేదు? ఇప్పటికే ఈ ప్రాజెక్టు ఇన్టేక్ నిర్మాణాలు 60 శాతం వరకు పూర్తి అయితే మీరు, మీ ప్రభుత్వం మొద్దు నిద్ర పోతున్నదా? ఈ అక్రమ ప్రాజెక్టును వ్యతిరేకిస్తూ కనీసం ఒక్క లేఖ కూడా ఎందుకు రాయలేదని నిలదీసారు. సెంట్రల్ వాటర్ కమిషన్ (సీడబ్ల్యూసీ), కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు (కేఆర్ఎంబీ), తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల అనుమతులు లేకుండానే కర్ణాటక తుంగభద్రపై ఇష్టారాజ్యంగా ప్రాజెక్టులు నిర్మిస్తుంటే మీరు, మీ ప్రభుత్వం ఎందుకు అడ్డుకోవడం లేదన్నారు. కర్ణాటక తనకు కేటాయించిన పరిమితులను దాటి అదనపు సాగు చేస్తోంది. ఆర్డీఎస్‌లో కర్ణాటక వాటా1.2 టిఎంసి మాత్రమే. కాని సగటున 5 టీఎంసీల నీటిని వినియోగిస్తున్నట్లు గణాంకాలు తెలియజేస్తున్నాయి. ప్రస్తుతం రాజోలిబండ ఆనకట్టకు 100 మీటర్ల ఎగువన అక్రమంగా కర్ణాటక నిర్మిస్తున్న కురిడి లిఫ్ట్, చిక్కాల పర్వి, చిక్కాలమంచి బ్యారేజీలు పూర్తయితే తెలంగాణ వాటా మరింత తగ్గిపోతుంది. ఆర్డీఎస్ పూర్తిగా నిర్వీర్యమయ్యే ప్రమాదం ఏర్పడుతుంది. ఇప్పుడు కర్ణాటక అక్రమ ప్రాజెక్టులను అడ్డుకోకపోతే ఆర్డీఎస్‌తో పాటు తుమ్మిళ్ల భవిష్యత్తు కూడా ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు. చివరి దశలో ఉన్న పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పనులు పూర్తి చేస్తే గ్రావిటీ ద్వారా నారాయణ పేట, కొడంగల్ కు నీళ్ళు వచ్చే అవకాశం ఉన్నప్పటికీ ఉద్దేశ్యపూర్వకంగా దాన్ని పక్కనబెట్టారు. కమీషన్ల కొడంగల్ లిఫ్ట్ పేరిట భీమా ప్రాజెక్టు ఆయకట్టు రైతుల శాశ్వత ప్రయోజనాలను దెబ్బతీసారు. 16.94 టీఎంసీల కేటాయింపులో సుమారు 7 టీఎంసీలను కొడంగల్ లిఫ్టుకు మళ్లించి రెండు లక్షల ఎకరాలకు నీళ్లు అందించే భీమా ప్రాజెక్టును నిర్వీర్యం చేశారు. కర్ణాటక అక్రమ ప్రాజెక్టుల ప్రభావం కేవలం ఆర్డీఎస్, తుమ్మిళ్ల, భీమా ప్రాజెక్టులకే పరిమితం కాదు. తుంగభద్ర నుంచి శ్రీశైలం జలాశయానికి వచ్చే ప్రవాహాలు తగ్గితే ఉమ్మడి పాలమూరు జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులు కల్వకుర్తి, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులతో పాటు తాగునీటి అవసరాలు, భవిష్యత్తు నీటి ప్రణాళికలు తీవ్రంగా దెబ్బతింటాయన్నారు. ఎటువంటి అనుమతులు లేకుండా బ్రిడ్జి కం బ్యారేజీలను, ఎత్తిపోతల పథకాలను నిర్మించడానికి పూనుకుంటున్నది. ఇంత ద్రోహం జరుగుతుంటే మీరు, మీ ప్రభుత్వం ప్రేక్షక పాత్ర వహించడం తెలంగాణా ప్రయోజనాలకు ద్రోహం తలపెట్టడం కాదా అని లేఖలో పేర్కొన్నారు. తమ జల హక్కులను కాపాడుకోవడానికి మరోసారి ఉద్యమించాల్సిన పరిస్థితి తీసుకురావద్దని హెచ్చరిస్తున్నాం. స్వార్థ రాజకీయాల కోసం రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టే ప్రతి నిర్ణయాన్ని బీఆర్ఎస్ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని పాలమూరు రైతాంగం భవిష్యత్తు కోసం, తెలంగాణ జల హక్కులను కాపాడటం కోసం బీఆర్ఎస్ నిర్విరామ పోరాటం చేస్తుంది. ఎంత దూరం దాకా అయినా వెళ్లి కొట్లాడుతుందని మాజీ మంత్రి హరీశ్ రావు స్పష్టం చేశారు.

మొదటిపేజీ తరువాయి

# తెలంగాణ ఆత్మను ప్రతిబింబించే మహోత్సవం బోనాల పండుగ

హైదరాబాద్,జూన్24(హైదరాబాద్ మిర్రర్) :

తెలంగాణ ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలు, సాంస్కృతిక సంప్రదాయాలు, జానపద వారసత్వానికి ప్రతీకగా నిలిచిన ఆషాఢ మాస బోనాల ఉత్సవాలను అత్యంత వైభవోపేతంగా నిర్వహించేందుకు ప్రభుత్వం సమగ్ర కార్యాచరణతో ముందుకు సాగుతున్నదని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. ప్రస్తుతం లండన్‌లో పర్యటనలో ఉన్న మంత్రి సురేఖ గారు బుధవారం జూమ్ వేదికగా ఎంసిఆర్ హెచ్‌ఆర్ డిలో నిర్వహించిన బోనాల ఉత్సవాల సమన్వయ సమావేశంలో పాల్గొని ఏర్పాట్లపై మంత్రులు పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్, ఇతర ఉన్నతాధికారులతో నిర్వహించిన బోనాల ఉత్సవాల సమన్వయ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్, ఎమ్మెల్సీలు బొగ్గారపు దయానంద్, ఎమ్మెల్యేలు నవీన్ యాదవ్, దానం నాగేందర్, డిజిపి సి.వి. ఆనంద్, దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, డైరక్టర్ హనుమంతరావు, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సి.వి. సజ్జనార్, ధార్మిక సలహాదారు గోవింద హరి, ఉన్నతాధికారులు, జీహెచ్‌ఎంసీ, పోలీసు, విద్యుత్, ఆర్/బీ, వాటర్ వర్క్స్, వైద్య ఆరోగ్య, అగ్నిమాపక, ఆర్టీసీ, మెట్రో, పర్యాటక, సమాచార పౌరసంబంధాల శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతిలో బోనాల పండుగకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. ఈ ఏడాది ఆషాఢ జాతర ఉత్సవాలు జూలై 16 నుంచి ఆగస్టు 13 వరకు హైదరాబాద్, సికింద్రాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాల పరిధిలోని దేవాలయాల్లో నిర్వహించే బోనాల ఉత్సవాలకు సౌకర్యాల కల్పనలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. బోనాల ఉత్సవాలకు శ్రీకారం చుట్టే గోల్కొండ శ్రీ జగదాంబ మహంకాళి దేవాలయంలో జూలై 16న ప్రారంభమయ్యే ఉత్సవాలు ఆగస్టు 13 వరకు అట్టహాసంగా నిర్వహిస్తామని మంత్రి తెలిపారు. ప్రస్తుతం తాను లండన్ పర్యటనలో వున్నందున ఇక్కడి నుంచే జూమ్ మీటింగ్ ద్వారా అధికారులకు సూచనలివ్వాల్సి వస్తున్నదని అన్నారు. ఉత్సవాల సందర్భంగా నిర్వహించే ఘటోత్సవాలు, బోనాల సమర్పణ, సాక సమర్పణ, తొ÷-టటెల ఊరేగింపులు, పోతురాజుల వీరంగాలు, రంగం కార్యక్రమాలు, గావుపట్టడం, సాగనంపు వంటి సంప్రదాయ కార్యక్రమాలు తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబిస్తాయని మంత్రి పేర్కొన్నారు. ఈ సంప్రదాయాల పరిరక్షణ కోసం ప్రభుత్వం నిష్ఠతో కార్యాచరణను అమలు చేస్తున్నదని మంత్రి తెలిపారు. గత కొన్నేళ్లుగా బోనాల ఉత్సవాలకు ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయం గణనీయంగా పెరిగిందని మంత్రి పేర్కొన్నారు. ఈ నిధులను ఆలయాల మౌలిక వసతుల మెరుగుదల, భక్తులకు సౌకర్యాల కల్పన, విద్యుత్ దీపాలంకరణలు, పుష్పాలంకరణలు, సీసీ కెమెరాలు, క్యూలైన్లు, తాగునీటి సదుపాయాలు, పారిశుధ్య నిర్వహణ, వైద్య శిబిరాల ఏర్పాట్లకు సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు. భక్తుల సౌకర్యార్థం దేవాదాయ శాఖ, జీహెచ్‌ఎంసీ, పోలీస్ శాఖ, విద్యుత్ శాఖ, రోడ్లు-భవనాల శాఖ, వాటర్ వర్క్స్, ఆర్టీసీ, రైల్వే, వైద్య ఆరోగ్య శాఖ, అగ్నిమాపక శాఖ, పర్యాటక శాఖ, సమాచార పౌరసంబంధాల శాఖలు సమన్వయంతో పనిచేయాలని మంత్రి స్పష్టం చేశారు. ముఖ్యంగా భారీ రద్దీ ఉండే దేవాలయాల వద్ద ప్రత్యేక ట్రాఫిక్ ప్రణాళికలు, అదనపు బస్సులు, వైద్య బృందాలు, భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. వృద్ధుల కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. గర్భిణులు, బాలింతల కోసం లాక్టేషన్ రూమ్ లను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు.

# మహిళల కోసం ఎంత చేసినా ఒక్క అడుగు మిగిలే ఉంటుంది

జూబ్లీహిల్స్(హైదరాబాద్ మిర్రర్)

జూబ్లీహిల్స్ కన్వెన్షన్ సెంటర్ లో వెటా ఇండియా ఉమెన్ ఎంపవర్మెంట్ ప్రోగ్రాంలో తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత పాల్గొన్నారు కవిత మాట్లాడుతూ ఈ ప్రపంచమే మహిళలకు వ్యతిరేకంగా ఉంది. ఎంత కష్టపడినా ప్రతిభ చూపినా సరే మహిళకు ఎక్కడో అడ్డుకట్ట పడుతోంది. సమాజంలో మార్పు కోసం అందరూ కృషి చేయాలని అన్నారు.మహిళలు తమ లక్ష్యంపై నిర్ణయం తీసుకుంటే మీ మాట మీరే వినవద్దు. మహిళ సాధికారత కోసం వెటా ఇండియా సంస్థ, ఆ సంస్థ అధినేత ఝాన్సీ చేస్తున్న కృషి అభినందనీయం. మహిళల కోసం మనం ఎంత చేసినా సరే ఒక్క అడుగు మిగిలే ఉంటుంది. ఎంతో మంది మహిళలను పది మందికి ఉద్యోగాలు ఇచ్చే పారిశ్రామికవేత్తలుగా తయారు చేసే ప్రయత్నం చేస్తున్నారు. ఇవ్వాళ ఇక్కడ జరుగుతున్న ఈ సదస్సుకు కూడా ఎన్నో రాష్ట్రాల నుంచి మహిళలు వచ్చారు.

మొదటిపేజీ తరువాయి

## కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో ఆగమైన రాష్ట్రం

రాష్ట్రంలో ఏవర్గాన్ని వదిలిపెట్టకుండా కాంగ్రెస్ సర్కార్ వేధిస్తోందని ధ్వజమెత్తారు. సత్తుపల్లి విలేకర్లకు మండల రిపోర్టర్లుగా అక్రిడిటేషన్ జారీ చేసి రేవంత్‌రెడ్డి సర్కార్ అన్యాయం చేసిందని మాజీ మంత్రి కేటీఆర్ ఆగ్రహించారు. మొన్న జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కల్లూరు మున్సిపాల్టీ బీఆర్ఎస్ గెలిచేదని.. సత్తుపల్లిలో కూడా స్వల్ప ఓట్లతో ఈ స్థానం చేజార్చుకున్నామని తెలిపారు. ఆయా ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలిస్తే పార్టీ శ్రేణులు పొంగిపోకూడదని.. ఓడితే కృంగిపోకూడదని పేర్కొన్నారు. తెలంగాణ మారుమూల ప్రాంతాలు ఎక్కడకు వెళ్లినా దుర్మార్గపు కాంగ్రెస్ పాలన పోవాలని.. కేసీఆర్ పాలన రావాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సిద్ధించిన తర్వాత కేసీఆర్ హయాంలోని మొదటి పదేళ్లు పునాది రాళ్లు వేసుకున్నామని వివరించారు. రాష్ట్రంలో మళ్లీ అభివృద్ధి జరగాలంటే కేసీఆర్ రావాలని ప్రజలే అంటున్నారని తెలిపారు. కేసీఆర్ ఓటములు, గెలుపులు చూశారని.. అనాడు తెలుగుదేశం పార్టీలో అన్నగారితో కలిసి నడిచారని ప్రస్తావించారు. అన్నదాతలకు రైతుబంధు పూర్తిగా చేయకుండా వేధిస్తోందని ధ్వజమెత్తారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడంలోనూ రేవంత్‌రెడ్డి సర్కార్ విఫలమైందని మాజీ మంత్రి కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ ప్రభుత్వంలో ఇదే ఖమ్మం జిల్లాకు, కొత్త గూడెం జిల్లాకు, ఉమ్మడి ఖమ్మం జిల్లాకు గోదావరిలోని నీటిని ఒడిసిపట్టి మొత్తం సస్యశ్యామలం కావాలి.. ఖమ్మం జిల్లా రూపు రేఖలను మార్చాలనే ప్రయత్నం కేసీఆర్ బలంగా చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ వాళ్లు జల యజ్ఞంలో భాగంగా రాజీవ్ సాగర్, ఇందిరా సాగర్ అనే రెండు ప్రాజెక్టులకు రాళ్లు వేసి పోయారు. కానీ చేసింది పెద్దగా ఏం లేదు. కానీ కేసీఆర్ ఎవరో సంబంధం లేని నాయకుల పేర్లు

# రాష్ట్రంలో ఫీజు నియంత్రణ చట్టం తీసుకురావాలి

## విద్యా వ్యాపారాన్ని అరికట్టాలి

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఒకేసారి పాఠ్యపుస్తకాలు, దుస్తులు పంపిణీ చేయాలి

## ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శిలు వేముల నాగరాజు, లావుడియ రాజు

**సంస్థాన్ నారాయణపురం, జూన్ 24(హైదరాబాద్ మిర్రర్):**

జిల్లాలో విద్యా వ్యాపారాన్ని అరికట్టాలని విద్య హక్కు చట్టాన్ని ప్రకాటబందీగా అమలు చేయాలని, రాష్ట్రంలో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని, ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శి వేముల నాగరాజు లావుడియా రాజు అన్నారు.. బుధవారం రోజు సంస్థాన్ నారాయణపురం మండలం కేంద్రంలోని భవనంలో సంస్థాన్ నారాయణపురం మండల 24వ మహాసభ జిల్లా కమిటీ సభ్యుడు అరవింద్ అధ్యక్షతన జరిగింది. స్వాతంత్రం ప్రజాస్వామ్యం సోషలిజ లక్ష్యాలు కలిగిన అరుణ పతాకాన్ని సంఘం జిల్లా అధ్యక్షులు వేముల నాగరాజు ఆవిష్కరించారు. అనంతరం మహానీయులు భగత్ సింగ్ చేగువేరా చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది , మహాసభకు ప్రారంభ సభ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియ రాజు మాట్లాడుతూ... జిల్లాలో పుట్టగొడుగుల ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థలు పుట్టుకొస్తున్నాయని, ఎలాంటి అనుమతి లేకుండా పాఠశాలలో అడ్మిషన్లు తీసుకుంటున్నారని అలాంటి పాఠశాలపై చర్యలు తీసుకోవాలని అదేవిధంగా విద్యను ఉచితంగా ఇవ్వకుండా విద్యను వ్యాపారంగా చేస్తున్నారని అదేవిధంగా ఎలాంటి అనుమతులు లేకుండా స్కూల్లోనే స్టేషనరీ షూ టై బెల్టు దుస్తులు పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్ లో అమ్ముతు విద్యను వ్యాపారంగా చేస్తున్నారు.స్కూల్లో ఫీజు ,అడ్మిషన్, బస్సు , టూషన్ , గేమ్స్ ఫీజు రకరకాల పేర్లతోటి తల్లిదండ్రుల నుండి ఆర్థిక భారం మోస్తున్నారని, సిబిఎస్సి ఐఐటి , ఐసిఎస్సి డిజిటల్ క్లాసుల రకరకాల పేర్లతోటి తల్లిదండ్రులను మోసం చేసి లక్షల ఫీజులను వసూలు చేస్తున్నారని అన్నారు అదేవిధంగా జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలు , సంక్షేమ హాస్టల్లో అనేక సమస్యలతో స్వాగతం తెలుపుతున్నాయని, అనేక పాఠశాలలో పాఠశాలలు శిథిలా వ్యవస్థ చేరాయని గత 40 సంవత్సరాలు కట్టిన భవనాలు ఇప్పటికీ పూర్తిగా శిథిలా వ్యవస్థలో చేరినాయని అదేవిధంగా స్కూల్లో



మరుగుదొడ్లు కడిగేవారే దిక్కులేరని అన్నారు. అనేక పాఠశాలలో టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని వాటిని వెంటనే భర్తీ చేయాలని అన్నారు, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఒకేసారి పూర్తిస్థాయిలో పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్ లో దుస్తులు పంపిణీ చేయాలన్నారు ప్రభుత్వము విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉన్నందున కారణంతో పాఠశాలలో మూసివేయడం జరుగుతుందని ఎస్ఎఫ్ఐ గా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, ప్రభుత్వ పాఠశాల పై బలోపేతం చేయడానికి కృషి చేయాలని ప్రభుత్వ పాఠశాలకు నిధులు కేటాయించాలని అన్నారు జిల్లాలో విద్యను వ్యాపారంగా చేసుకుంటున్న ప్రవేటు పాఠశాలపై చర్యలు తీసుకోవాలని, ప్రవేట్ విద్యాసంస్థల విచ్చలవీడియా ఫీజుల దోపిడీ జరుగుతుందని అన్నారు, రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రాష్ట్రంలో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు అనంతరం మండల నూతన కమిటీ 11 మందితో ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి తీగుళ్ల శ్రీనివాస్, డివైఎఫ్ఐ జిల్లా నాయకులు దొంతగాని అమరేందర్, మండల నాయకులు వెలిజాల సాయి, జంపాల సాయి తేజ, ఎస్కే గాలిం, నాగేశ్వరి, పావని శిరీష, తదితరులు పాల్గొన్నారు..

# టాటా ఏఐఏ ఇన్సూరెన్స్ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**చౌటుప్పల్, జూన్ 24, హైదరాబాద్ మిర్రర్ :**

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో టాటా ఏఐఏ ఇన్సూరెన్స్ కార్యాలయాన్ని బుధవారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి ఒక్క కుటుంబానికి ఇన్సూరెన్స్ సౌకర్యం ఉండాలని ఎమ్మెల్యే సూచించారు. కుటుంబ యజమాని అనుకోకుండా మరణిస్తే కుటుంబం రోడ్డున పడకుండా ఇన్సూరెన్స్ కుటుంబాలను కాపాడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పావని రమేష్ గౌడ్, 13వ వార్డు కౌన్సిలర్ లు బత్తుల వాణి విప్లవ్, ఊడుగు జ్యోతి రమేష్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పబ్బు రాజు గౌడ్,మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య,వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కాసర్ల శ్రీనివాస్ రెడ్డి , సీనియర్ బిజినెస్ అసోసియేట్ కొండ వెంకటరమణారెడ్డి, ఫణి కుమార్, దిల్సుక్నగర్ బ్రాంచ్ మేనేజర్ శ్యామ్ రావు, ట్రైనింగ్ ఆఫీసర్ శర్మ, ఏబీఎం మురళి, శ్రీధర్, శివం సింగ్, సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# వివాహానికి 50 కిలోల బియ్యం అందజేసిన పిటీఎన్ సేవా ట్రస్టు చైర్మన్ వారి కుమారులు పానుగోతు తరుణ్ నాయక్

**సశీస్థాన్ నారాయణపురం, జూన్ 24(హైదరాబాద్ మిర్రర్):**


యాదాద్రి భువనగిరి జిల్లా సశీస్థాన్ నారాయణపురం మండల కడిలబావి తండ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన కాట్రోతు జ్యోతి- రాజు నాయక్ దంపతుల కుమార్తె వివాహముకు 50 కిలో బియ్యం అందజేసిన వెంకంబావి తండా గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సర్పంచుల ఫోరం మండల ఉపాధ్యక్షులు పానుగోతు పాండురంగ నాయక్ –శోభ దంపతులు పిటీఎన్ సేవా ట్రస్టు చైర్మన్ వారి కుమారులు పానుగోతు తరుణ్ నాయక్ పానుగోతు ఆకాష్ రాజ్ , వారి వివాహానికి ఒక 50)కిలోల బియ్యం అందజేశారుఈ కార్యక్రమంలో కదిల బాగా తండా బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కాట్రోతు చిన్న , కాట్రోతు రాము , నర్రా వెంకన్న , చిలివేరు పోచయ్య, బాకారం నర్సింహా, మల్లేపల్లి సతిరెడ్డి, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ శీతలా బొడ్రాయి ప్రతిష్టా మహోత్సవానికి 216000 విరాళం అందజేసిన యేల్మేటీ అమరేందర్ రెడ్డి

**హైదరాబాద్ మిర్రర్: బాలాపూర్ ప్రతినిధి**

జూన్24 :–మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ లోని శ్రీ శీతలా బొడ్రాయి ( నాభి శిల) ప్రతిష్టా మహోత్సవం సందర్భంగా కాంటెస్టెడ్ ఎమ్మెల్యే పిసిసి కార్యదర్శి యేల్మేటీ అమరేందర్ రెడ్డి 216000/- రెండు లక్షల 16 వేల రూపాయల విరాళాన్ని బాలాపూర్ బొడ్రాయి ఉత్సవ కమిటీ సభ్యులు అయిన కళ్లెం ఎల్లారెడ్డి , వంగేటి లక్ష్మారెడ్డి గుండోజు రఘునందన చారి సమరెడ్డి ప్రభాకర్ రెడ్డి లకు అందజేయడం జరిగింది



# మహిళలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం నవారు మల్లారెడ్డి

**హైదరాబాద్ మిర్రర్: బాలాపూర్ ప్రతినిధి**

జూన్24 :– తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు అండగా ఉంటూ వారికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నవారు మల్లారెడ్డి అన్నారు బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరా మహిళా శక్తి స్వయం సహాయక సంఘం అక్కా చెల్లెళ్లకు రేవంతన్న కానుక పేరుతో మహేశ్వరం నియోజకవర్గం అల్మాస్ గూడ పరిధి వైఎస్ఆర్ నగర్,రాజీవ్ గృహకల్ప కాలనీ లకి సంబంధించి స్థానికంగా ఉన్న డ్వాక్రా భవనంలో అక్కా చెల్లెళ్ళ కు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రభాకర్ రెడ్డి,రామిడి శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.



# ప్రశాంతి హిల్స్ డివిజన్ 58 లో ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసిన..సామిడి గోపాల్ రెడ్డి

**హైదరాబాద్ మిర్రర్: బాలాపూర్ ప్రతినిధి**

జూన్24 :– కిచన్నగారి లక్ష్మా రెడ్డి ఆదేశాల మేరకు మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ జీహెచ్ఎంసీ పరిధిలోని ప్రశాంతి హిల్స్ డివిజన్ 58 లో మహిళలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి అందిస్తున్న ఇందిరమ్మ చీరలను టీపీసీసీ తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డ మహిళలకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి మహిళకు చీర అందించాలని ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మహిళల అభ్యున్నతికి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎనలేని ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ సెక్రటరీ సామిడి చరణ్ రెడ్డి కాట్నే పద్మ, రవీందర్ రెడ్డి, మట్ట సత్యనారాయణ, డ్వాక్రా సంఘం మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# మునుగోడు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే నా ధ్యేయం



-మండల,పట్టణ అధ్యక్షుల ప్రమాణ స్వీకార మహోత్సవం

-మున్సిపల్ అధ్యక్షులుగా కాసర్ల శ్రీనివాసరెడ్డి ప్రమాణస్వీకారం...

-మండల అధ్యక్షులుగా బోయ దేవేందర్ ప్రమాణ స్వీకారం..

-ప్రజలకు దగ్గరగా ఉండాలి, ప్రజల మాటను విని గౌరవించాలి...

-ఓడిన గెలిచిన ప్రజల మధ్యనే ఉండి ఆదుకోవాలి...

-నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు అందర్నీ సమన్వయం చేసుకోవాలి

-ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

**చౌటుప్పల్,జూన్ 24, హైదరాబాద్ మిర్రర్ :**

నాయకులు ఓడిన గెలిచిన ప్రజల మధ్యనే ఉండి ఆపదొచ్చిన, సాపదొచ్చిన ఆదుకోవాలని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సూచించారు. బుధవారం చౌటుప్పల్ పట్టణ కేంద్రం, లక్కారం గ్రామ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో మున్సిపల్ అధ్యక్షులుగా కాసర్ల శ్రీనివాసరెడ్డి, మండల అధ్యక్షులుగా బోయ దేవేందర్ ల ప్రమాణ స్వీకార మహోత్సవానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై వారి చేత ప్రమాణస్వీకారాన్ని చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నాయకులు ప్రజలకు దగ్గరగా ఉండి ప్రజల మాటను విని గౌరవించాలన్నారు. అప్పుడే ప్రజల గుండెల్లో నాయకుడిగా మనగలుగుతామని అన్నారు. అంతేకాకుండా ప్రతి నాయకుడు పార్టీని బలోపేతం చేయాలిని,ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.ప్రతిపక్షంలో ఉన్న,అధికార పక్షంలో ఉన్న నియోజకవర్గ అభివృద్ధిలో మాత్రం రాజీ పడేది లేదని, మునుగోడు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే తన ద్యేయమన్నారు. నూతనంగా ఎంపికైన చౌటుప్పల్ మండల, పట్టణ అధ్యక్షులను ఇరువురిని అభినందించారు. గ్రామ, మండల, పట్టణ, నియోజకవర్గస్థాయిలో అందరం కలిసికట్టుగా పనిచేస్తేనే సరైన ఫలితాలు వస్తాయని తెలిపారు.2018 ఎన్నికల్లో మొత్తం టిఆర్ఎస్ పార్టీ గెలిస్తే మునుగోడు లో మాత్రం కాంగ్రెస్ పార్టీ గెలిచిందని గుర్తు చేశారు. రాజకీయాలలో ఉండేవారు ఓపికతో పనులు చేసుకుంటూ అందరూ కష్టపడుతూ పోతే పదవులు వస్తాయని అన్నారు. నాయకుడనేవాడు వ్యక్తిగతంగా మంచివాడ కాదా, ప్రజలకు అందుబాటులో ఉంటున్నాడా లేదా,ప్రజలకు మంచి పనులు చేస్తున్నాడా లేదా అని ప్రజలు సునిశితంగా గమనిస్తున్నారని అన్నారు. గెలిచిన తర్వాత ప్రవర్తనలో మార్పు వస్తే వచ్చేసారి ప్రజల తీర్పు వ్యతిరేకంగా ఉంటుందని గుర్తు చేశారు. ప్రతి నాయకుడు ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకోవాలన్నారు.నూతనంగా ఎన్నికైన చౌటుప్పల్ మండల అధ్యక్షుడు బోయ దేవేందర్ , చౌటుప్పల పట్టణ అధ్యక్షుడు కాసర్ల శ్రీనివాస్ రెడ్డి లు తమకు అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ రాజగోపాల్ రెడ్డిని శాలువతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ మోగదాల పావని రమేష్ గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి,నాయకులు పబ్బు రాజ్ గౌడ్, మోగుదాల రమేష్ గౌడ్, స్థానిక కౌన్సిలర్లు,మాజీ జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, మాజీ మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నర్సింహ గౌడ్,మండల ముఖ్య నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

# అనాజ్ పూర్ గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా.

## ప్రతి సంక్షేమ పథకం ప్రజలకు అందేలా అధికారులు నాయకులు చొరవ తీసుకోవాలి.

## ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి .

హైదరాబాద్ మిర్రర్: రంగారెడ్డి ప్రతినిధి

జూన్24 :-అనాజ్ పూర్ గ్రామంలో బుధవారం సాయంత్రం సుమారు 50 లక్షల హెచ్ఎండిఏ నిధులతో మంజూరు అయిన సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ....అనాజ్ పూర్ గ్రామానికి ఇప్పటికే నియోజికవర్గం లోనే ఎక్కువ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని..త్వరలో ఇల్లు లేకుండా దరఖాస్తు చేసుకున్న ప్రతి లబ్ధిదారునికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు....గ్రామం మధ్యలో ఇబ్బందిగా ఉన్న మురుగు నీరు కాలువ సమస్య గురుంచి గ్రామ పెద్దలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా వెంటనే ఎంపీడీఓ ని పిలిపించి వివరణ కోరగా ఇరిగేషన్ అధికారులను పిలిపించి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు..త్వరలో మరిన్ని పథకాలను...నిధులను అనాజ్ పూర్ గ్రామానికి మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి...గ్రామ సర్పంచ్ రాచపాక నవనీత మహేష్... గ్రామ కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి...గ్రామ పంచాయతీ సభ్యులు కావలి వెంకటేష్...గువ్వల భరత్.ఏర్పుల సంధ్య బాలరాజ్...గుజ్జ రాంరెడ్డి.. ఇంజమూరి కవిత మహేందర్..చిలుక యాదిరెడ్డి...



ఏర్కలి బాలకృష్ణ గౌడ్...ఎల్కపల్లి సింధు మహేష్.. రాగని అరవింద్ తో పాటు పంచాయితీ రాజ్ డి ఈ ఇంద్రసేన రెడ్డి..ఎంపీడీఓ స్రవంతి..ఎ ఈ సూర్యతేజ...గ్రామ కార్యదర్శి సూరిబాబు అనాజ్ పూర్ గ్రామ కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు కాంగ్రేస్ కుటుంబసభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# విపరీతముగా పెరుగుతున్న టాబ్లెట్స్ వాడకం

ఈ మధ్య కాలంలో చాలా మంది అనారోగ్యాల బారిన పడుతున్నారు. చిన్నా, పెద్దా తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరు ఏదో ఒక సమస్యతో డాక్టర్ల చుట్టూ తిరుగుతున్నారు. డాక్టర్ వద్దకు వెళితే కొన్ని రకాల పరీక్షలు చేసి వాటికి తగ్గట్లుగా మందులు ఇస్తున్నారు. దీంతో మందులు వేసుకుని జీవనం సాగిస్తున్నారు. నిత్యం మందులు వాడే వారి సంఖ్య గణనీయంగా పెరుగుతూ వస్తుంది. ఒక ఇంట్లో ఇద్దరూ లేక ముగ్గురూ వివిధ రకాల జబ్బులతో బాధపడేవారుంటే నిత్యావసర సరుకులకంటే వారు వాడే మందుల ఖర్చు అధికంగా ఉంటుంది.కొంత మందికి శరీరంలో ఏదైనా నలతగా ఉంటే వెంటనే మందుల షాపునకు వెళ్లి మందులు కొని తెచ్చుకుని వేసుకోవడం అలవాటుగా మారింది. ప్రతి చిన్న సమస్యకు వైద్యుల వద్దకు వెళ్లి మందులు వాడటం మరి కొందరికి పరిపాటిగా మారింది. దీంతో రాష్ట్రం లో మందులు వాడే వారి సంఖ్య బాగా పెరిగినట్లు మెడికల్ షాపుల యజమానులు చెబుతున్నారు.దీర్ఘకాలిక జబ్బుల కారణంగా పలు ఆరోగ్య సమస్యలకు డజనుకు పైగా మందులు వాడే వారి సంఖ్య అధికమయ్యింది. దీనికితోడు అలర్జీ, జలుబు, దగ్గు, జ్వరం, వళ్ళు నొప్పులు వంటివి వస్తే వెంటనే మెడికల్ షాపునకు వెళ్లి మందులు కొని వాడేవారి సంఖ్య ఎక్కువగానే ఉంది. ప్రతి మందుకు ఏదో ఒక సైడ్ ఎఫెక్ట్ ఉంటుంది. ఒక మాత్ర వేసుకోవడం వల్ల వచ్చిన సైడ్ ఎఫెక్ట్‌ను తగ్గించేందుకు మరో మాత్ర.. ఇలా వాడుతూ వెళుతున్నారు. దీనివల్ల మందుల వాడకం పెరుగుతోంది. యాభై ఏళ్లతో పోలిస్తే దీర్ఘకాలిక జబ్బులతో బాధపడే వారి సంఖ్య పెరుగుతోంది. ముఖ్యంగా బీపీ, షుగర్, థైరాయిడ్, కొలెస్ట్రాల్, గుండె జబ్బులు, కిడ్నీ సమస్యలు, జీర్ణకోశ వ్యాధులు, ఊపిరితిత్తుల వ్యాధులు, పలు రకాల క్యాన్సర్లతో బాధపడే వారి సంఖ్య బాగా ఎక్కువయ్యింది. తినే తిండి, తాగే నీరు, పీల్చే గాలి కలుషితం కావడమే ఈ పరిస్థితికి కారణంగా వైద్యులు చెబుతున్నారు. యాంత్రీకరణ పెరగడంతో పిల్లల నుంచి పెద్దల వరకు శారీరక శ్రమ తగ్గిపోయింది. వ్యాయామం అసలే లేదు. మానసిక ఒత్తిళ్లు అధికమయ్యాయి. దీంతో ప్రతి కుటుంబంలో మందులకే ప్రతి నెలా మూడు వేల నుంచి రూ.10 వేల వరకు ఖర్చు చేస్తున్నారు. ఇలా మందులు వాడే కుటుంబాలు చాలానే ఉన్నట్లు అంచనా.నేను ఫలానా మందు వేసుకున్నా. నాకు రోగం తగ్గింది. కాబట్టి నువ్వు కూడా ఆ మందు వేసుకో.. అంటూ చెప్పే వారి సంఖ్య తక్కువేమీ కాదు. ఇతరులకు ఉపయోగపడితే నాకు ఉపయోగపడు తుందనే భావన సరికాదు. ప్రతి వ్యక్తి శరీర పరిస్థితి వేరు. అందుకే ప్రతి మందు కూడా వ్యక్తిగతంగా నిర్ణయించాలి. ఇంగ్లీష్ మందులతో, ఆయుర్వేద లేదా హెర్బల్ మందులతో కలిపి వాడే వారి సంఖ్య కూడా ఎక్కువే. ఇవి కొన్నిసార్లు ప్రతికూలంగా మారే అవకాశాలు ఉంటాయి. సరైన వైద్యుల సూచనతోనే మందులు వాడటం ఆరోగ్యకరమైన మార్గం. ఫార్మసీలు కూడా వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండా ఈ మందులను ఇవ్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.

### కొత్త సమస్యలు తెచ్చుకోవద్దు


శరీరంలో ఏ విధమైన రుగ్మత కలిగి నా చాలా మంది మెడికల్ షాపునకు వెళ్లి మందులు కొని వేసుకుంటున్నారు. ఇది సరికాదు. ముఖ్యంగా గుండె సమస్యలతో బాధపడేవారు వైద్యుడి సలహా మేరకు మాత్రమే మందులు వాడాలి. తప్పుగానో, అవసరం లేకుండానో వాడితే తీవ్రమైన ఇబ్బందులు తలెత్తవచ్చు. హార్ట్ ప్రొటెక్షన్ కోసం కొందరు రోజూ ఆస్పిరిన్ వేసుకుంటున్నారు. ఇది అవసరం లేకుండా తీసుకుంటే కడుపులో, మెదడులో రక్తస్రావం వంటి ప్రమా దాలు పెరుగుతాయి. గుండె దడ, ఆందోళన ఉన్నప్పుడు కొందరు బీటా బ్లాకర్లు వాడుతున్నారు. ఇది తాత్కాలికంగా ఉపశమనం ఇచ్చినా, రక్తపోటు తగ్గిపోవడం, గుండె స్పందన నెమ్మదించడం, అలసట వంటి సమస్యలు కలగవచ్చు. ఆస్త మా, గుండె వైఫల్యం ఉన్న వారికి ఇది మరింత ప్రమాద కరం. కొలెస్ట్రాల్ తగ్గించే స్టాటిన్ మందులను కొందరు వాడ డం మూలాన కండరాల నొప్పులు, లివర్‌పై ప్రభావం చూపు తాయి. వాపు తగ్గించే మందుల కారణంగా శరీరంలో ఎలకో?ట్ర లైట్స్ అసమతుల్యతకు దారి తీసి, కిడ్నీ, గుండె రిథమ్‌లో మార్పులు వంటి తీవ్రమైన సమస్యలు వస్తాయి. కాబట్టి వైద్యుల పర్యవేక్షణలోనే మందులు వాడాలి. సోషల్ మీడియా ద్వారా తప్పుదారి పట్టించే సమాచారం ఎక్కువగా స్ప్రెడ్ అవుతోంది. కాబట్టి జాగ్రత్తలు పాటించాలి.చాలా మంది అనేక జబ్బులకు ఇష్టానుసారం మందులు వాడుతుంటారు. అది చాలా ప్రమాదకరం. దీనివల్ల అల్సర్, కిడ్నీ సమస్యలు, ఒళ్లు నొప్పులు వస్తుంటాయి. కొన్ని రకాల జబ్బులకు మందులను ఆపడం వల్ల ఆ జబ్బులు మరింత తీవ్రమవుతాయి. అలాంటి వారికి చాలా జాగ్రత్తగా వైద్యం అందించాలి. స్టెరాయిడ్స్ కూడా ఎక్కువ వాడకూడదు. దీనివల్ల లావు అవ్వడం, చర్మవ్యాధులు, కిడ్నీ సమస్యలు, గుండె సమస్యలు వంటివి వస్తాయి. స్టెరాయి డ్స్ వాడే వారు తప్పనిసరిగా మూడు నెలలకు ఒకసారి కిడ్నీ పరీక్షలు చేయించుకోవాలి. యాంటీబయోటిక్స్ ఐదు నుంచి పది రోజులలోపు మాత్రమే వాడాలి. ఎక్కువ రోజులు వాడితే కిడ్నీ, లివర్, గుండె జబ్బులు వంటివి వస్తాయి. సొంత నిర్ణయంతో మందులను వినియోగించకండి. నకిలీ వైద్యులదే పలు గ్రామాల్లో హవా ఉంది అనుమతు లు లేని క్లినిక్‌లు, రక్త పరీక్ష కేంద్రాలు, మందుల షాపులు పుట్ట గొడుగుల్లా పుట్టుకొచ్చాయి. ఎటువంటి అర్హతలు లేకపోయినా కొందరు



నకిలీ వైద్యులు క్లినిక్‌లు నిర్వహిస్తూ ఇష్టానుసారం టెస్టుల చేయి స్తూ.. విచ్చల విడిగా మందులను వేయిస్తూ వారి ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టేస్తున్నారు. వీరికి సీజనల్ వ్యాధులు కాసులు కురిపిస్తున్నాయి. జ్వరం వచ్చి వారి వద్దకు వెళితే టైఫాయిడ్, డెంగీ, మలేరియా అంటూ రకరకాల పరీక్షలు చేయించి వేలల్లో వసూలు చేస్తున్నారు. మరికొందరు చిన్నపిల్లల ప్రత్యేక వైద్యులమని చెబుతూ మోతాదుకు మించిన ఇంజక్షన్‌లు, మందులు ఇస్తున్నారు. మందుల డోసు ఎక్కువై వైద్యం వికటిస్తే కమిషన్ కోసం కార్పోరేట్ ఆసుపత్రులకు వెళ్లాలని చెబుతున్నారు. మరికొందరు పలురకాల వ్యాధులకు ప్రత్యేక చికిత్స అందించే వైద్యులమని పెద్ద ఆస్పతుల్లో పనిచేశామని మోసం చేస్తున్నారు. అనుమతులు లేని రక్త పరీక్ష కేంద్రాలు, నకిలీ క్లినిక్‌లు, మందుల షాపులను పరిశీలించి, తగు చర్యలు తీసుకోవాలి ప్రతి జబ్బులకు మందులు మింగడం తగ్గించాలి ఆహార అలవాట్లలో మార్పులు చేసుకోవాలి

# మత సామరస్యానికి ప్రతీక మొహర్రం

మొహర్రం నెలలో 10వ రోజును 'ఆషూరా' అంటారు. షియా ముస్లింలు ఈ రోజున ఇమామ్ హుస్సేన్ త్యాగాన్ని స్మరిస్తూ రోడ్లపై ఊరేగింపులు జరుపుతారు, శోకాన్ని ప్రకటిస్తారు. సున్నీ ముస్లింలు ఈ పవిత్ర దినాన ప్రత్యేక ఉపవాసాలు (రోజా) ఆచరిస్తూ దైవారాధనలో గడుపుతారు.తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రాంతాలలో, ఈ పండుగను మతాలకు అతీతంగా ముస్లింలతో పాటు హిందువులు కూడా అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు. హిందువులు కూడా మొహర్రం సమయంలో పీర్లను పూజించి మొక్కులు చెల్లించుకుంటారు.పీర్ల పండుగ (మొహర్రం) అనేది ఇస్లామిక్ క్యాలెండర్ ప్రకారం మొదటి నెల అయిన మొహర్రం మొదటి 10 రోజుల పాటు ముస్లింలు జరుపుకునే ఒక ముఖ్యమైన సంతాప దినం. ఇస్లామిక్ ప్రవక్త ముహమ్మద్ మనమళ్ళు హసన్, హుసేన్ లు కర్బలా యుద్ధంలో చేసిన వీరోచిత త్యాగాల జ్ఞాపకార్థం దీనిని జరుపుకుంటారు. ఇస్లామిక్ చరిత్ర ప్రకారం, క్రీ.శ. 680లో ఇరాక్ లోని కర్బలా అనే ప్రదేశంలో ఒక భీకర యుద్ధం జరిగింది. అప్పటి దుర్మార్గమైన పాలకుడు యజీద్ కు, మహమ్మద్ ప్రవక్త మనవడైన ఇమామ్ హుస్సేన్ కు మధ్య ఈ యుద్ధం జరిగింది. హుస్సేన్ తన కుటుంబ సభ్యులతో, అనుచరులతో కలిసి ధర్మం కోసం, యజీద్ అరాచకాలను ఎదిరించి పోరాడారు. ఈ పోరాటంలో ఇమామ్ హుస్సేన్ తో సహా ఆయన కుటుంబీకులు అందరూ వీరమరణం పొందారు. హుస్సేన్ మరియు ఆయన బంధువుల త్యాగాలను స్మరిస్తూ, వారిని అమరవీరులుగా (షహీద్) భావించి వారి జ్ఞాపకార్థం ఈ సంతాప దినాలను పాటిస్తారు.ఈ పండుగ సమయంలో ఇమామ్ హుస్సేన్ మరియు హసన్ లను ప్రతీకలుగా భావించి, అలంకరించిన లోహపు (వెండి, ఇత్తడి లేదా ఇనుముతో చేసిన) చేతులను పీర్లు అని పిలుస్తారు. వీటిని 'అషుర్ఖానా' అనే పవిత్ర స్థలంలో ప్రతిష్ఠిస్తారు.కొన్ని ప్రాంతాలలో, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ లోని రాయలసీమ ప్రాంతాల్లో, "గున్నం" అనే అగ్నిగుండం గ్రామంలోని కేంద్ర భాగంలో శాశ్వతంగా ఏర్పాటు చేసిన ప్రదేశంలో తవ్వ బడుతుంది.ఈ సందర్భంగా, గ్రామ పరిసరా ల్లోని పాత చెట్లను దేవునికి బలిగా అర్పిస్తూ, పెద్ద మంటలు రేపుతారు. సుమారు వారం రోజుల పాటు కొనసాగే




ఉత్సవాలలో, గ్రామమంతటా, అనంతరం అగ్నిగుండం చుట్టూ పీర్ల ఊరేగింపులు నిర్వహించబడతాయి. ప్రజలు తమ కోరికలు నెరవేర్చుకోవాలన్న మొక్కు బాటుగా, మండుతున్న బొగ్గులపై నడిచే సంప్రదాయాన్ని పాటిస్తారు.భిన్నత్వంలో ఏకత్వం అనే సూత్రాన్ని పాటిస్తున్న భారతీయులకు మొహర్రం వంటి పండుగలని మత సామరస్యానికి ప్రతీకగా జరుపుకోవడం మంచి పరిణామం.

# సీపీఐ రాజకీయ శిక్షణ శిబిరాలను జయప్రదం చేయాలి

## జూన్ 28 నుంచి 30 వరకు

## మంచిర్యాలలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా తరగతులు

తాండూరు,జూన్ 24:హైదరాబాద్ మిర్రర్

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సీపీఐ ఆధ్వర్యంలో జూన్ 28 నుంచి 30 వరకు మంచిర్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న రాజకీయ శిక్షణ శిబిరాలను పార్టీ శ్రేణులు విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ పిలుపునిచ్చారు. తాండూరు మండలంలోని ఐబీ భగత్‌సింగ్ కార్యాలయంలో బుధవారం మండల కౌన్సిల్ సమావేశం మండల అధ్యక్షుడు కొండు బానేష్ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా రామడుగు లక్ష్మణ్ మాట్లాడుతూ దేశ, ప్రపంచ ఆర్థిక పరిస్థితులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు,రాష్ట్ర ప్రభుత్వ విధానాలు,కార్మికులు,రైతులు, విద్యార్థులు,యువత ఎదుర్కొంటున్న సవాళ్లపై శిబిరాల్లో విస్తృతంగా చర్చిస్తామని తెలిపారు.మూడు రోజుల పాటు జరిగే ఈ శిక్షణ తరగతులకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి,రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు కలవెన శంకర్ తదితరులు బోధకులుగా హాజరవుతారని వివరించారు.సమావేశంలో నియోజకవర్గ కార్యదర్శి దాగం మల్లేష్, మండల కార్యదర్శి కొండు బానేష్, జిల్లా సమితి సభ్యులు సాలిగామ సంతోష్,బయ్యా మొగిలి,మాజీ ఎంపీపీ కామెర మల్లయ్య,మండల సహాయ కార్యదర్శి నరాల ప్రహ్లాద్, కోశాధికారి పట్టి శంకర్,వార్డు సభ్యుడు కుర్సింగ తిరుపతి, నాయకులు కామెర దుర్గయ్య, కొండు సాయి తదితరులు పాల్గొన్నారు.



# మీజిల్స్, రూబెల్లా, అనుమానిత కేసులను వెంటనే నివేదించాలి

## : డిఎం అండ్ హెచ్ఓ జి.ఎంజేలాఅల్ఫ్రేడ్

(హైదరాబాద్ మిర్రర్) న్యూస్ ముస్తాబాద్/ సిరిసిల్ల

మీజిల్స్, రూబెల్లా పోలియో వ్యాధుల నియంత్రణలో భాగంగా పిల్లల్లో జ్వరంతో పాటు దద్దుర్లు కనిపించినా, శరీరంలోని ఏ భాగమైనా పాక్షికంగా బలహీనపడినట్లు గుర్తించినా వెంటనే సంబంధిత వివరాలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయానికి అందించాలని రాజన్న సిరిసిల్ల డి ఎం అండ్ హెచ్ ఓ జి.ఎంజేలాఅల్ఫ్రేడ్ సూచించారు. బుధవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో టీకా నియంత్రణ వ్యాధుల (నిఘా) కార్యక్రమంపై ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న పిల్లల వైద్య నిపుణులు, చర్మ వ్యాధి నిపుణులు, ఫిజిషియన్లతో సమావేశంలో మాట్లాడారు. పిల్లలకు సంపూర్ణ వ్యాధి నిరోధక టీకాలు అందిస్తున్నప్పటికీ అప్పుడప్పుడు మీజిల్స్, రూబెల్లా అనుమానిత లక్షణాలతో కూడిన కేసులు నమోదవుతున్నాయని తెలిపారు. జ్వరం, దద్దుర్లు ఉన్న పిల్లల సమాచారం అందిన వెంటనే నమూనాలు సేకరించి పరీక్షల కోసం పంపిస్తామని, పాజిటివ్ నిర్ధారణ అయితే సంబంధిత ప్రాంతాల్లో తక్షణ నియంత్రణ చర్యలు చేపడతామని పేర్కొన్నారు. అలాగే 15 సంవత్సరాల లోపు పిల్లల్లో శరీరంలోని ఏ భాగమైనా బలహీనపడినట్లు గుర్తించినా సమాచారం అందించాలని, అటువంటి కేసుల నుంచి కూడా నమూనాలు సేకరించి పరీక్షలకు పంపిస్తామని తెలిపారు. పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు ఇచ్చిన అనంతరం ఏవైనా చిన్నపాటి ఆరోగ్య సమస్యలు తలెత్తినా వాటిని కూడా అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ నెల 28న నిర్వహించనున్న జాతీయ పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రైవేట్ వైద్యులు కూడా భాగస్వాములు కావాలని, ఐదేళ్లలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు అందేలా తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు. ఈ సమావేశంలో డిఐఓ సంపత్ కుమార్, జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి ప్రసాద్, సూపర్ పాల్గొన్నారు.



# గ్రామ కాంగ్రెస్ సమావేశం..

## మండల అధ్యక్షుడికి సన్మానం

(హైదరాబాద్ మిర్రర్) న్యూస్ ప్రతినిధి నిజామాబాద్

జక్రాన్ పల్లిలో బుధవారం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల సమావేశం జరిగింది. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఎన్నుకోబడిన గడ్డం సంజయ్ ను శాలువాతో కార్యకర్తలు సన్మానించారు. సంజయ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే నాపై నమ్మకం ఉంచి, ఈ బాధ్యతను నాపై ఉంచినందుకు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో కాంగ్రెస్ ప్రభుత్వ కార్యక్రమాలను మరియు ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ప్రజలందరినీ ముందుంచుతానని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ పద్మ సత్యం, అర్గుల్ సొసైటీ చైర్మన్ ఆర్మూర్ గంగారెడ్డి, సర్పంచ్ మోజీరామ్, నిజామాబాద్ రూరల్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సోప్పరి వినోద్, మాజీ సర్పంచ్ కాటిపల్లి నర్సారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి వసంతరావు, మైనార్టీ మండల అధ్యక్షులు సైకిల్ టెక్ అక్బర్, మాజీ సర్పంచ్ చంద్రకళ బాలకృష్ణ, మాడవేరి శంకర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటేష్, మాజీ ఎంపీటీసీ రూపాల గంగారెడ్డి, వార్డు మెంబర్లు శ్రీధర్, సురేష్, నాయకులు నరసయ్య, ప్రభాకర్, ఉదయ్, కార్తీక్ జలం గాంధీ, మల్లేష్, జితేందర్, నాయక్ సూరి, తిరుమలేష్, అనిల్ పాల్గొన్నారు.



# తెలంగాణలో విస్తరించిన నైరుతి

## వారంపాటు జోరు వర్షాలు పడే అవకాశం

**హైదరాబాద్,జూన్24(హైదరాబాద్ మిర్రర్) :**

నైరుతి రుతుపవనాలు ఎట్టకేలకు తెలంగాణ అంతటా విస్తరించడంతో రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు పడుతున్నాయి. ఈ వారం రోజులు వర్షాలు పడతాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. వర్షాలు ఆలస్యం కావడంతో రైతులు ఆందోళనలో ఉన్నారు. నారు వేసుకోవడం ఆలస్యం అవుతోందని అన్నారు. పసిఫిక్ మహాసముద్రంలో ఏర్పడిన ఉష్ణ పరిస్థితుల వల్ల ఈ ఏడాది కాస్త మందకొడిగా సాగిన పవనాలు.. జూన్ 8న రాష్ట్రాన్ని తాకినప్పటికీ, తెలంగాణను పూర్తిగా కమ్మేయడానికి దాదాపు 15 రోజుల సమయం తీసుకున్నాయి. ఈ ప్రభావంతో సోమవారం నుంచి మంగళవారం వరకు పలు జిల్లాల్లో రికార్డు స్థాయి వర్షపాతం నమోదైంది. ముఖ్యంగా పెద్దపల్లి జిల్లా శ్రీరాంపూర్ మండలం కూనారంలో ఏకంగా 17.1 సెం.మీల వాన పడింది. ఈ ఏడాదిలో ఇప్పటివరకు ఇదే అత్యధికం కావడం విశేషం. హైదరాబాద్ వ్యాప్తంగా భారీ వర్షాలు కురవగా.. రంగారెడ్డి జిల్లాలోని మొయినాబాద్, శేరిలింగంపల్లి, రాజేంద్రనగర్, శంషాబాద్ మండలాల్లో వానలు దంచికొట్టాయి. వీటితో పాటు సంగారెడ్డి, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, మంచిర్యాల, జగిత్యాల, ములుగు, ఆదిలాబాద్ జిల్లాల్లో మంగళవారం పగటిపూట కూడా వర్షాలు ఊపందుకున్నాయి. రాబోయే బుధ, గురు, శుక్రవారాల్లో మరిన్ని భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నెల 24న జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో వానలు జోరుగా సాగనున్నాయి. ఆ మరుసటి రోజు (25వ తేదీన) ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, హైదరాబాద్, రంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో తీవ్రత ఎక్కువగా ఉంటుంది. 26వ తేదీన ఈ ప్రాంతాలతో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లాలోనూ భారీ వర్షాలు కురుస్తాయని, మిగిలిన జిల్లాల్లో ఓ మోస్తరు వానలు పడతాయని అధికారులు స్పష్టం చేశారు.

# స్వల్పంగా దిగిన బంగారం ధరలు

**హైదరాబాద్,జూన్24(హైదరాబాద్ మిర్రర్) :**

బంగారం కొనాలనుకునే వారికి శుభవార్త. అంతర్జాతీయ భౌగోళిక రాజకీయ కారణాల నేపథ్యంలో బంగారం, వెండి ధరలు మెల్లగా దిగి వస్తున్నాయి. అమెరికా డాలర్ బలపడడం, అక్కడి బాండ్ రాబడులు పెరగడం వంటి కారణాలతో పసిడికి డిమాండ్ తగ్గుతోంది.గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, బుధవారం ఉదయం 10.30 గంటల సమయంలో హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,44,330గా ఉంది. ఇక, 22 క్యారెట్ల 10 గ్రాముల ఆర్నమెంటల్ బంగారం ధర రూ.1,32,300గా ఉంది. మరోవైపు వెండి ధరలు కూడా తగ్గుదలను నమోదు చేశాయి. ప్రస్తుతం హైదరాబాద్, విజయవాడలో కిలో వెండి ధర రూ.2,40,000గా ఉంది.

# లక్ష్మీదేవిపల్లి బ్యాలన్సింగ్ రిజర్వాయర్‌కు భూసేకరణ

## భూములను పరిశీలించిన పరిగి, షాద్‌నగర్ ఎమ్మెల్యేలు

**వికారాబాద్,జూన్24(హైదరాబాద్ మిర్రర్) :**

రాష్ట్రంలోని ప్రతిష్టాత్మకమైన పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో కీలక ముందడుగు పడింది. ఈ పథకంలో భాగంగా నిర్మించనున్న లక్ష్మీదేవిపల్లి బ్యాలన్సింగ్ రిజర్వాయర్‌కు అవసరమైన భూసేకరణ పక్రియను అధికారులు ప్రారంభించారు. సయ్యద్‌పల్లి పరిసర ప్రాంతాల్లో భూములను పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పరిశీలించారు. ఈ సందర్భంగా నీటిపారుదల శాఖ అధికారులతో కలిసి భూసేకరణ, సర్వే పక్రియ, ముంపు ప్రాంతాల గుర్తింపు తదితర అంశాలపై ప్రజాప్రతినిధులు సమీక్ష నిర్వహించారు. లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మాణం కోసం దాదాపు 2,919 ఎకరాల భూమి అవసరమవుతుందని అధికారులు తేల్చారు. ఈ మేరకు భూసేకరణ పనులను వేగవంతం చేసేందుకు స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు సమన్వయంతో ముమ్మరంగా కసరత్తు చేయనున్నారు. 2.80 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యంతో నిర్మించనున్న లక్ష్మీదేవిపల్లి బ్యాలన్సింగ్ రిజర్వాయర్.. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో కీలక భాగంగా నిలవనుంది. ఈ ప్రాజెక్టు పూర్తయితే దక్షిణ తెలంగాణలోని దాదాపు 4.97 లక్షల హెక్టార్ల భూములకు సాగునీరు అందనుంది. సాగునీటితో పాటు ఈ ప్రాంతంలో నెలకొన్న తాగునీటి సమస్యకు కూడా శాశ్వత పరిష్కారం లభించనుంది.? రిజర్వాయర్ నిర్మాణంతో పరిగి, వికారాబాద్, తాండూరు రైతుల పొలాలు సస్యశ్యామలం అవుతాయని ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఒంటరి దివ్యాంగురాలిపై అత్యాచారం

## దుండగుడి కోసం పోలీసుల గాలింపు

**హైదరాబాద్,జూన్24(హైదరాబాద్ మిర్రర్) :**

నగరంలోని ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణ ఘటన వెలుగుచూసింది. ఇంట్లో ఒంటరిగా ఉన్నదివ్యాంగురాలిపై ఓ దుర్మార్గుడు అత్యాచారానికి ఒడిగట్టాడు. బాధితురాలికి మాట్లాడే, వినికిడి శక్తి లేకపోవడాన్ని ఆసరాగా చేసుకుని ఈ దారుణానికి పాల్పడినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో మహిళ మెడ, చేతులకు స్వల్ప గాయాలయ్యాయి. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న ఎల్బీనగర్ పోలీసులు రంగంలోకి దిగారు. బాధితురాలిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. కాగా, నిందితుడిని పట్టుకునేందుకు ఆ ప్రాంతంలోని సీసీటీవీ దృశ్యాలను పోలీసులు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. సీసీ ఫుటేజి ఆధారంగా దర్యాప్తును ముమ్మరం చేశామని, త్వరలోనే నిందితుడిని అదుపులోకి తీసుకుంటామని పోలీసులు తెలిపారు

# హాస్టల్ వాష్‌రూమ్‌లో యువతి ప్రసవం

## కిటికీ నుంచి శిశువు బయటరకు విసిరివేత

## యువతని నీలోఫర్‌కు తరలించిన సిబ్బంది

**హైదరాబాద్,జూన్24(హైదరాబాద్ మిర్రర్) :**

గోల్కొండ ప్రాంతంలో ఉన్న ఓ విద్యార్థినుల హాస్టల్‌లో ఓ విద్యార్థిని ప్రసవం తీవ్ర కలకలం రేపింది. హాస్టల్‌లో ఉంటున్న ఓ యువతి బాత్‌రూంలో ప్రసవించగా, అనంతరం నవజాత శిశువు మృతి చెందడం ఆందోళనకు గురిచేసింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రాథమిక సమాచారం ప్రకారం, హాస్టల్‌లో నివసిస్తున్న యువతి అకస్మాత్తుగా బాత్‌రూంలో ప్రసవించింది. అనంతరం శిశువు మృతి చెందినట్లు గుర్తించారు. శిశువు వెంటిలేటర్ ప్రాంతం నుంచి కింద పడేయడంతో మరణించినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే శిశువు మృతికి గల ఖచ్చితమైన కారణాలు పోస్టుమార్టం నివేదిక అనంతరం వెల్లడయ్యే అవకాశం ఉంది. ఘటనలో మరో ముఖ్యమైన అంశం యువతి గర్భవతి అనే విషయం హాస్టల్ సిబ్బందికి తెలియకపోవడం. హాస్టల్‌లోనే ఉంటున్న విద్యార్థిని గర్భవతి అయినప్పటికీ ఎవరూ గుర్తించలేకపోవడం పలు ప్రశ్నలకు తావిస్తోంది. దీనిపై కూడా పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు. యువతిని చికిత్స నిమిత్తం నిలోఫర్ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమెకు వైద్యుల పర్యవేక్షణలో చికిత్స కొనసాగుతోంది. మరోవైపు, శిశువు మృతదేహాన్ని పోలీసులు మార్చురీకి తరలించి పోస్టుమార్టం నిర్వహించే ఏర్పాట్లు చేశారు. ఘటనతో హాస్టల్‌లోని విద్యార్థులు, వారి తల్లిదండ్రుల్లో ఆందోళన నెలకొంది. యువతి గర్భానికి, శిశువు మృతికి దారితీసిన పరిస్థితులపై పోలీసులు అన్ని కోణాల్లో విచారణ కొనసాగిస్తున్నారు.

# బాల్క సుమన్‌కు హైకోర్టులో ఊరట

## షరతులతో కూడా బెయిల్ మంజూరు

**హైదరాబాద్,జూన్24(హైదరాబాద్ మిర్రర్) :**

సింగరేణి సంస్థ మరియు దాని యాజమాన్యంపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన కేసులో బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌కు తెలంగాణ హైకోర్టు ఊరటనిచ్చింది. గతంలో ఆయన చేసిన కొన్ని వ్యాఖ్యలు తీవ్ర వివాదానికి దారితీయడంతో సింగరేణి యాజమాన్యం ఇచ్చిన ఫిర్యాదు మేరకు సుమన్‌పై కేసు నమోదైన సంగతి తెలిసిందే. ఈ కేసుపై విచారణ జరిపిన న్యాయస్థానం ఆయనకు షరతులతో కూడిన బెయిల్‌ను మంజూరు చేస్తూ కీలక ఉత్తర్వులు జారీ చేసింది. హైకోర్టు ఆదేశాల ప్రకారం బాల్క సుమన్‌కు రూ. 25 వేల వ్యక్తిగత బాండ్‌తో పాటు, ఇద్దరి పూచీకత్తు సమర్పించాలనే నిబంధనపై బెయిల్ లభించింది. వివాదాస్పద వ్యాఖ్యల కేసులో అరెస్ట్ భయం లేకుండా ఈ బెయిల్ నిర్ణయం ఆయనకు పెద్ద ఉపశమనాన్ని కలిగించింది. కోర్టు విధించిన నిబంధనలకు కట్టుబడి ఉండాలని, దర్యాప్తునకు సహకరించాలని ఈ సందర్భంగా స్పష్టం చేయడం జరిగింది.

# నక్కపల్లిలో గురుకుల పాఠశాల ఏర్పాటు

## సిఎంకు కృతజ్ఞతలు తెలిపిన మంత్రి అనిత

**అనకాపల్లి,జూన్24(హైదరాబాద్ మిర్రర్) :**

జిల్లాలోని నక్కలపల్లిలో మహాత్మా జ్యోతిబా పూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాల ఏర్పాటు కోసం రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. నక్కపల్లిలో ప్రత్యేక బీసీ గురుకుల పాఠశాలను ఏర్పాటు చేయాలని స్థానిక మత్స్యకారులు, బీసీ సంఘాల ప్రతినిధులు, ప్రజలు పలుమార్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వారి అభ్యర్థనను పరిశీలించిన ప్రభుత్వం పాఠశాల మంజూరుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితకు హోం మంత్రి వంగలపూడి అనిత ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి వెంటనే స్పందించి పాఠశాల మంజూరు చేసినందుకు వారిద్దరికీ ధన్యవాదాలు తెలియజేశారు. నక్కపల్లికి బీసీ గురుకుల పాఠశాల మంజూరు విషయంలో హోం మంత్రి అనిత ప్రత్యేకంగా కృషి చేశారు. బీసీ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని అనిత అన్నారు. గురుకుల పాఠశాల ద్వారా గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు మెరుగైన విద్యా అవకాశాలు లభిస్తాయని తెలిపారు. మత్స్యకార కుటుంబాల విద్యార్థుల విద్యాభివృద్ధికి గురుకుల పాఠశాల ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. 'నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే నా లక్ష్యం' అని హోం మంత్రి అనిత స్పష్టం చేశారు. బీసీ గురుకుల పాఠశాల మంజూరు కావడంతో పాయకరావుపేట నియోజకవర్గ ప్రజలు, బీసీ సంఘాల నాయకులు, మత్స్యకార సంఘాల ప్రతినిధులు.. హోం మంత్రి వంగలపూడి అనితకు కృతజ్ఞతలు తెలిపారు

# రాజకీయాల్లో మహిళా వివక్ష

## ఆడవాళ్లు రాజీకీయల్లోకి వస్తే టార్గెట్

## ఇప్పటికీ ప్రపంచంలో లింగ వివక్ష

**హైదరాబాద్,జూన్24(హైదరాబాద్ మిర్రర్) :**

రాజకీయాల్లో ఏది మాట్లాడినా తన మీద సోషల్ మీడియాలో విపరీతంగా ట్రోలింగ్ చేస్తున్నారని టీఆర్ఎస్ చీఫ్ కవిత అన్నారు. ఆడవాళ్లు రాజకీయాల్లోకి వస్తే ఇలానే టార్గెట్ చేస్తారనే భావనతోనే కొందరు కావాలనే ఈ ట్రోలింగ్స్‌కు పాల్పడుతున్నారని చెప్పారు. ఇప్పటికీ ప్రపంచంలో లింగ వివక్ష కొనసాగుతోంది. అనేక రంగాల్లో మగవారికే ప్రాధాన్యత లభిస్తోంది' అని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలో కులాల కంటే.. మగవారి కులం, ఆడవారి కులం అనే రెండు మాత్రమే ఉన్నాయనిపిస్తోందని కవిత వ్యాఖ్యానించారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లో జరిగిన వేట విమెన్ ఎంపవర్‌మెంట్ సమ్మిట్‌లో మాట్లాడిన కవిత.. సమాజంలో, రాజకీయాల్లో మహిళలు ఎదుర్కొంటున్న వివక్షపై ఆమె ఎమోషనల్ అయ్యారు. తెలంగాణ వచ్చాక పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ తెచ్చుకున్నా.. ఇప్పటికీ అది పూర్తిస్థాయిలో అమలు కావడం లేదన్నారు. జీన్-జెడ్ జనరేషన్‌లోనూ అమ్మాయిలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని, మహిళలు ఎదగాలని చూస్తే వెంటనే తొక్కేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ఐటీ, బ్యాంకింగ్, మీడియా రంగాల్లో ఎంత సత్తా చాటుతున్నా.. పెళ్లి, కుటుంబ బాధ్యతల వల్ల మళ్లీ కెరీర్‌ను మొదటి నుంచి ప్రారంభించాల్సి వస్తోందని, అందుకే మహిళలకు ప్రభుత్వాలు, కుటుంబం, సమాజం సపోర్ట్ ఇవ్వాలని కోరారు. బాల్య వివాహాలపై కవిత షాకింగ్ గణాంకాలను బయటపెట్టారు. 2026 లో కూడా తెలంగాణ గ్రామాల్లో బాల్య వివాహాలు జరుగుతున్నాయని.. పె÷-లలైన 15-19 ఏళ్ల మధ్యలోనే అమ్మలవుతున్న టీనేజర్ మదర్స్ గ్రామీణ ప్రాంతాల్లో 7.2 శాతం ఉంటే, హైదరాబాద్ లాంటి మహానగరంలోనే 2.7 శాతం మంది ఉన్నారని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థినులకు పిలుపునిస్తూ.. సోషల్ మీడియాలో లైకులు, ఫాలోవర్స్ రాలేదని నిరుత్సాహపడొద్దని, మహిళలంతా ఒక మంచి టా÷-గ్గ÷ట్ పెట్టుకొని, దాన్ని సాధించే దిశగా బలమైన గొంతుకతో ముందుకు సాగాలని కవిత పిలుపునిచ్చారు.

# డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడ్డ వ్యక్తి

## వారం రోజులపాటు జైలు శిక్ష విధించిన కోర్టు

**నిజామాబాద్,జూన్24(హైదరాబాద్ మిర్రర్) :**

మద్యం సేవించి వాహనం నడుపుతూ పోలీసులు నిర్వహించిన డ్రంకన్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన వ్యక్తికి కోర్టు ఏడు రోజుల సాధారణ కారాగార శిక్ష విధించిందని ఐదవ టౌన్ ఎస్సై సునీల్ వెల్లడించారు. స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టిన సమయంలో షేక్ హబీబ్ అనే వ్యక్తికి బ్రీత్ ఎనలైజర్ ద్వారా పరీక్షలు నిర్వహించగా అతడు మద్యం తాగి వాహనం నడుపుతున్నట్లుగా నిర్ధారణ అయినట్లు ఎస్సై వివరించారు. దీంతో అతనిపై కేసు నమోదు చేసి బుధవారం ప్రత్యేక జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టులో హాజరు పరచగా కోర్టు శిక్ష విధించిందని వెల్లడించారు. కోర్టు ఆదేశాల మేరకు సదరు నిందితుడిని నిజామాబాద్ సెంట్రల్ జైలుకు తరలించినట్లు పేర్కొన్నారు. ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు డ్రైవ్ చేయవద్దని, ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కోరారు.

# నిజామాబాద్‌లో అనూహ్యఘటన

## కస్టమర్‌లో వచ్చి కారుతో ఉడాయింపు

**నిజామాబాద్,జూన్24(హైదరాబాద్ మిర్రర్) :**

కారు కిరాయకు మాట్లాడుకున్న వ్యక్తి డ్రైవర్ దిగి అరటి పళ్లు తెచ్చేలోగా రారుతో ఉడాయించాడు. ఈ ఘటన నిజామాబాద్‌లో జరిగింది. రోడ్డు పక్కన కారు ఆపి అరటి పళ్లు తెచ్చేలోపే కారు మాయమైన సంఘటన నిజామాబాద్ పట్టణంలో కలకలం రేపింది. వివరాల్లోకి వెళ్తే.. కుద్రిత్ బేగ్ అనే వ్యక్తి కారు నడుపుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఎప్పటి లాగే కిరాయి కోసం పట్టణంలోని చెన్నై షాపింగ్ మాల్ వద్దనున్న అడ్డా వద్ద కారును నిలిపాడు. ఈ క్రమంలో ఓ వ్యక్తి వచ్చి నాందేడ్‌కు వెళ్లాలని కుద్రిత్ బేగ్ కారును రూ.4 వేలకు కిరాయికి కుదుర్చుకున్నాడు. కారు గాంధీ చౌక్ వద్దకు రాగానే సదరు కస్టమర్ అరటి పండ్లు తెమ్మని డ్రైవర్ కుద్రిత్ బేగ్‌ను కోరాడు. కారు పక్కకు ఆపి అరటి పండ్లు తీసుకుంటుండగా కిరాయి కుదుర్చుకున్న వ్యక్తి కారుతో పరారయ్యాడు. మోసపోయానని గుర్తించిన బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

# వర్షాకాలంలో పోలీసులకు ఆసరా

## రెయిన్‌కోట్లు పంపిణీ చేసిన కమిషనర్

**రామగుండం,జూన్24(హైదరాబాద్ మిర్రర్) :**

రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. వర్షాకాలంలో విధి నిర్వహణకు ఉపయోగపడే రెయిన్‌కోట్లను కమిషనర్ అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించే సిబ్బంది సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ఎండనకా, వాననకా రాత్రింబవళ్లు కష్టపడి విధులు నిర్వహించే సిబ్బందికి అత్యవసర పరిస్థితుల్లో రెయిన్‌కోట్లు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. విధి నిర్వహణ సమయం లో ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండి సమర్థవంతంగా బాధ్యతలను నిర్వర్తించాలని సూచించారు. వర్షాకాల పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని సిబ్బంది తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ కె.శ్రీనివాస్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు శేఖర్,మల్లేశం,రమేష్ పాల్గొన్నారు.

# గ్రామంలో రెచ్చిపోయిన వీధి కుక్కలు

## ఆరుగురిపై దాడిచేసి గాయపరచడంతో ఆస్పత్రికి తరలింపు

**జగిత్యాల,జూన్24(హైదరాబాద్ మిర్రర్) :**

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం గుడిసెల పేట గ్రామంలో బుధవారం పిచ్చికుక్కలు రెచ్చిపోయాయి. వీర విహారం చేసి ఆరుగురిని తీవ్రంగా గాయపరిచాయి. గుడిసెల నరసమ్మ ముఖంపై తీవ్రంగా గాయం కావడంతో ఆమె పరిస్థితి విషమంగా ఉంది. మరో ఐదుగురిని చాతిలో , తలకు, ముఖం, కాళ్లకు పై దాడి చేయగా గాయాలయ్యాయి. వీరందరినీ హుటాహుటినా అంబులెన్స్ లో జగిత్యాల ప్రభుత్వ దవఖానాకు తరలినీచి చికిత్స అందిస్తున్నారు.

# ఒకరికి ఒకే ఓటును అమలు చేయండి

## బోగస్ ఓట్లను మాత్రమే తొలగించాలి

## ఎన్నికల ప్రధానాధికారికి బిఆర్ఎస్ వినతి

**హైదరాబాద్,జూన్24(హైదరాబాద్ మిర్రర్) :**

బీఆర్‌కే భవన్‌లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డిని బీఆర్ఎస్ నాయకులు కలిశారు. ప్రత్యేక సవివర ఓటరు జాబితా సవరణపై ఎమ్మెల్సీ దాసోజ్ శ్రవణ్ కుమార్, మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్‌తోపాటు బీఆర్ఎస్ నాయకుడు కురువ విజయ్ సీఈవో సుదర్శన్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. 'ఒక వ్యక్తి ఒక ఓటు' సూత్రాన్ని కచ్చితంగా అమలు చేసి, ద్వంద్వ ఓటరు నమోదులను గుర్తించి తొలగించాలని బీఆర్ఎస్ నేతలు ఎన్నికల సంఘాన్ని కోరారు. అనంతరం ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య పునాదులను విధ్వంసం చేసేటటువంటిది.. రాజ్యాంగ స్ఫూర్తిని సర్వనాశనం చేసేటటువంటిది. పవిత్రమైన ఎన్నికల పక్రియను పూర్తిగా భ్రష్టు పట్టించే పక్రియ డూప్లికేట్ ఓటర్లు అని అన్నారు. ఈ బోగస్ ఓటర్లు, డూప్లికేట్‌ఓటర్ల వల్ల పవిత్రమైన ప్రజాస్వామ్య యుత ఎన్నికల పక్రియను సర్వనాశనం చేస్తున్నారో దాన్ని సరిదిద్దడం కోసమే మేం ముందుకొచ్చామని కేంద్ర ఎన్నికల సంఘం పలు మార్లు చెబుతూ ఎస్ఐఆర్ అనే పక్రియను మనముందుకు తీసుకొచ్చింది. కేసీఆర్, బీఆర్ఎస్, ఇతర రాజకీయ పార్టీలు ప్రజలంతా పెద్ద ఎత్తున ఈ ఎస్ఐఆర్ పక్రియలో భాగస్వామ్యులవుతున్నారు. అయితే దీంట్లో కొలిక్కిరాని అందరూ అర్థం చేసుకోవాల్సిన విషయం ఏంటంటే.. బోగస్ ఓట్ల విషయంలో మేం గతంలో జూబ్లీహిల్స్ ఎన్నిక జరిగినప్పుడు చెప్పినం. నిన్న కూడా చెప్పినం. ఇవాళ కూడా చెప్తున్నం. వివిధ రాష్ట్రాల్లో( వ్యక్తులకు సంబంధించిన డూప్లికేట్ ఓట్లను డిలీట్ చేసే మెకానిజం ప్రస్తుతం కేంద్ర ఎన్నికల సంఘం దగ్గర లేదు. ఇది పూర్తిగా కూడా ఎస్ఐఆర్ పక్రియను నష్టపరిచేది.. భ్రష్టు పరిచేదే. ఈ విషయాన్ని కేసీఆర్ ఆదేశాల మేరకు చీఫ్ ఎలక్ట్రోరల్ ఆఫీసర్‌కు బీఆర్ఎస్ తరపున మేం విజ్ఞప్తి చేశామన్నారు.

# నీటి సంపులో పడి మనవరాలి మృతి

## తట్టుకోలేక నానమ్మ గుండెపోటుతో హఠాన్మరణం

**జనగామ,జూన్24(హైదరాబాద్ మిర్రర్) :**

జనగామ జిల్లా కేంద్రంలో బుధవారం విషాదం చోటుచేసుకుంది. మనవరాలు మృతి చెందిన కొన్ని నిమిషాల వ్యవధిలోనే నానమ్మ గుండెపోటుతో మరణించింది. అంబేడ్కర్ నగర్‌కు చెందిన ప్రియాన్ని (18 నెలల) అనే చిన్నారి ఇంటి ఆవరణలో ఆడుకుంటూ వెళ్లి నీళ్ల సంపులో పడి మృతి చెందింది. మనవరాలి మృతితో ఏడుస్తూ నానమ్మ మారబోయిన నాగమ్మ (65) గుండెపోటుకు గురై మృతి చెందారు. ఒకే కుటుంబంలో ఇద్దరు చనిపోవడంతో అంబేడ్కర్ నగర్‌లో విషాద ఛాయలు అలుముకున్నాయి. సంఘటనా స్థలానికి పోలీసులు చేరుకుని దర్యాప్తు చేపట్టారు.

# మాడ్గుల మండలం స్కూళ్లలో ప్రీప్రైమరీ తరగతులు

**నల్లగొండ,జూన్24(హైదరాబాద్ మిర్రర్) :**

మాడ్గులపల్లి మండలంలోని ఇందుగుల, పాములపాడు, చర్లగూడెం ప్రాథమిక పాఠశాలల్లో బుధవారం ప్రీ ప్రైమరీ తరగతులను ఎంఈఓ సీహెచ్ వెంకటమ్మ ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ-ప్రైమరీ నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ తరగతులను విజయవంతంగా ప్రారంభించిన విషయం తెలిసిందే. 3 నుండి 6 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు ఈ ప్రీ-ప్రైమరీ తరగతులు అందుబాటులో ఉంటాయి. ఆయా కార్యక్రమాల్లో హెచ్‌ఎం భిక్షం, జీహెచ్‌ఎం పద్మావతి, ఆగా మోత్కూర్ కాంప్లెక్స్ హెచ్‌ఎం వై.వినోద్ కుమార్, చర్లగూడెం హెచ్‌ఎం నిరంజన్ రెడ్డి, పాములపాడు హెచ్‌ఎం వెంకన్న, ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులు, ఏపీసీ చైర్మన్ నాగలింగమ్మ, చర్లగూడెం ఉప సర్పంచ్ జ్యోతి, కార్యదర్శి అశోక్, విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

# వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రారంభం

## కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్, ఎమ్మెల్యేలు

**కొమరం భీమ్ ఆసిఫాబాద్,జూన్24(హైదరాబాద్ మిర్రర్) :**

జైనూ మండల కేంద్రంలో రూ.1.25 కోట్ల తో నిర్మించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం, 12 సముదాయ భవనాలను జిల్లా కలెక్టర్ కె. హరిత, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ప్రారంభించారు. అనంతరం ఈజీఎస్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు మాట్లాడుతూ మార్కెట్ కమిటీ కార్యాలయంతో పాటు 12 సముదాయ గదుల నిర్మాణం ద్వారా కమిటీకి ఆదాయం సమకూరుతుందని తెలిపారు. రైతులు వ్యవసాయ సాగులో రసాయనిక ఎరువుల వినియోగాన్ని తగ్గించి సేంద్రియ ఎరువులపై దృష్టి సారించాలని సూచించారు. విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసే సమయంలో తప్పనిసరిగా అసలు రసీదులు తీసుకుని పంట కాలం ముగిసే వరకు భద్రపరచుకోవాలని సూచించారు. నకిలీ విత్తనాల నియంత్రణకు వ్యవసాయ శాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టి రైతులకు అవగాహన కల్పించాలని ఎమ్మెల్యేలు కోరారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కుడిమెత విశ్వనాథ్ రావు, వైస్ చైర్మన్ బానోత్ జైవంత్ రావు, జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కామెడె అనిల్, జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ కనక యాదవ్ రావు, ఎంపీడీవో సుధాకర్ రెడ్డి, తహసీల్దార్ ఆడ బిర్షవ్, మార్కెట్ కమిటీ కార్యదర్శి ఇర్ఫాన్ అహ్మద్ ఖాన్, ప్రజా ప్రతినిధులు, అధికారులు, రైతులు, వివిధ గ్రామ పంచాయతీల సర్పంచులు నాయకులు పాల్గొన్నారు.

# తుంగభద్ర, ఆర్డీఎస్‌లపై సిఎం రేవంత్ సమీక్ష

## పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన అధికారులు

## సమీక్షలో పాల్గొన్న మంత్రులు, అధికారులు

**హైదరాబాద్,జూన్24(హైదరాబాద్ మిర్రర్) :**

జలసౌధలో తుంగభద్ర ప్రాజెక్టు, ఆర్డీఎస్, అంతర్రాష్ట్ర నదీ జల వివాదాలపైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్షించారు. ఇటీవల కర్నాటక వివిధ ప్రాజెక్టును కడుతున్నట్లు వస్తున్న ఆరోపణల నేపథ్యంలో తుంగభద్ర జలాల్లో మన వాటా విషయంలో వెనక్కి తగ్గేది లేదని ప్రభుత్వం తేల్చి చెప్పింది. ఈ క్రమంలో సిఎం దీనిపై సమీక్షించారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణా రావు, ఎంపీ మల్లు రవి, ప్రభుత్వ సలహాదారు జితేందర్ రెడ్డి, నీటిపారుదల శాఖ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్,ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్, సీఎంఓ కార్యదర్శి మాణిక్ రాజ్, ఇరిగేషన్ సెక్రెటరీ శ్రీధర్, ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులు సమీక్షలో పాల్గొన్నారు. తుంగభద్ర పైన నీటిపారుదల శాఖ అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు..రాజోలి బండ డైవర్షన్ స్కీమ్ (ఆర్డీఎస్) ఎగువన కర్ణాటక చేపడుతున్న కురిడి ఎత్తిపోతల పథకం చిక్కాల పర్వి, చిక్కాలమంచి బ్యారేజీలు పూర్తయితే ఆర్డీఎస్‌కు రావాల్సిన ప్రవాహాలు తీవ్రంగా తగ్గిపోతాయన్న ఆందోళన నెలకొంది. రాయచూర్ జిల్లాలో 2 టీఎంసీల నీటిని తరలించే కురిడి ఎత్తిపోతల పథకాన్ని రూ.85 కోట్లతో కర్ణాటక అక్రమంగా నిర్మిస్తున్నట్లు తెలుస్తోంది. సెంట్రల్ వాటర్ కమిషన్ (సీడబ్ల్యూసీ), కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు (కేఆర్ఎంబీ), తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల అనుమతులు లేకుండానే కర్ణాటక తుంగభద్రపై ఇష్టారాజ్యంగా ప్రాజెక్టులు నిర్మిస్తుందన్న ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికే ఆర్డీఎస్ చివరి ఆయకట్టు రైతులకు సాగునీరు సరిగా అందని పరిస్థితి ఉంది. కర్ణాటక తనకు కేటాయించిన పరిమితులను దాటి అదనపు సాగు చేస్తోంది. ఆర్డీఎస్‌లో కర్ణాటక వాటా 1.2 టిఎంసి మాత్రమే. కాని సగటున 5 టీఎంసీల నీటిని వినియోగిస్తున్నట్లు గణాంకాలు తెలియ జేస్తున్నాయి. కర్ణాటక అక్రమ ప్రాజెక్టుల ప్రభావం కేవలం ఆర్డీఎస్, తుమ్మిళ్ల, భీమా ప్రాజెక్టులకే పరిమితం కాదు. తుంగభద్ర నుంచి శ్రీశైలం జలాశయానికి వచ్చే ప్రవాహాలు తగ్గితే ఉమ్మడి పాలమూరు జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులు కల్వకుర్తి, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులతో పాటు తాగునీటి అవసరాలు, భవిష్యత్తు నీటి ప్రణాళికలు తీవ్రంగా దెబ్బతింటాయి. తుంగభద్ర జలాలను కర్ణాటక ఇష్టారాజ్యంగా వినియోగించకుండా బచావత్ ట్రిబ్యునల్ అనేక నిబంధనలను కృష్ణా అవార్డులో పొందుపరచింది. అయినప్పటికీ ఆ నిబంధనలు ఖాతరు చేయకుండా, ఎటువంటి అనుమతులు లేకుండా బ్రిడ్జి కం బ్యారేజీలను, ఎత్తిపోతల పథకాలను నిర్మించడానికి పూనుకుందన్న ప్రచారం ఉంది. ప్రస్తుతం రాజోలిబండ ఆనకట్టకు 100 మీటర్ల ఎగువన అక్రమంగా కర్ణాటక నిర్మిస్తున్న కురిడి లిఫ్ట్, చిక్కాల పర్వి, చిక్కాలమంచి బ్యారేజీలు పూర్తయితే తెలంగాణ వాటా మరింత తగ్గిపోతుంది. ఆర్డీఎస్ పూర్తిగా నిర్వీర్యమయ్యే ప్రమాదం ఏర్పడుతుంది. తెలంగాణ ప్రయోజనాలను కాపాడాల్సిన అవసరం ఉందని గ్రహించిన సిఎం వీటిపై ఆరా తీసారు. దీంతో మంత్రులు, అధికారులతో ఆయన సమీక్షించారు. ఇదిలావుంటే తుంగభద్రపై కర్ణాటక అక్రమ ప్రాజెక్టులను అడ్డుకుని ఆర్డీఎస్, తుమ్మిళ్ల, భీమా ప్రాజెక్టుల ప్రయోజనాలను కాపాడాలని సీఎంకు మాజీమంత్రి హరీష్ రావు సూచించారు. ఈ మేరకు బుధవారం సీఎం రేవంత్ రెడ్డికి రాసిన లేఖను హరీశ్ రావు విడుదల చేశారు.



## పారదర్శకంగా రాజన్న కోడెల పంపిణీ

### పక్కదారి పట్టించే వారి పై కఠిన చర్యలు తీసుకుంటాం

### ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

### హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

### అర్హతలు ఉన్న వారికే 120 జతల జీవాల పంపిణీ

**రాజన్న సిరిసిల్ల (హైదరాబాద్ మిర్రర్) ప్రతినిధి, జూన్,24,2026**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి గోశాల నుంచి అర్హులైన రైతులకు కోడెలను పారదర్శకంగా పంపిణీ చేస్తున్నామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు.వేములవాడ మున్సిపల్ పరిధి తిప్పాపూర్ లోని శ్రీ రాజరాజేశ్వర స్వామి గోశాలలో రైతులకు బుధవారం 120 జతల కోడెలను ఉచితంగా పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించగా, ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. దేశంలో ఎక్కడ లేని విధంగా శ్రీ రాజరాజేశ్వర స్వామి వారికి కోడెను కట్టే సంస్కృతి ఇక్కడ ఉందని గుర్తు చేశారు. భక్తుల విశ్వాసానికి ప్రతీక కోడె మొక్కు చెల్లింపు అని వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రైతులకు తిప్పాపూర్ గోశాల లో ఉచితంగా స్వామివారి కోడెలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. పంపిణీ చేసిన కోడెలను దేవాదాయ శాఖ, రెవెన్యూ శాఖ ఇతర శాఖల అధికారులతో నిత్యం తనిఖీ చేయిస్తామని స్పష్టం చేశారు. కోడెలను పక్కదారి పట్టించి ఇతర అవసరాలకు ఉపయోగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం వేములవాడ నియోజకవర్గంలోని మర్రిపల్లిలో అధునాతన సౌకర్యాలతో 40 ఎకరాల స్థలం గోశాలకు కేటాయించిందని తెలిపారు. త్వరలోనే గోశాల పనులకు శంకుస్థాపన చేస్తామని వెల్లడించారు. కోడెలను సన్న, చిన్న కారు రైతులకు పంపిణీ చేస్తున్నామని, ఉమ్మడి కరీంనగర్ జిల్లాతోపాటు ఉత్తర తెలంగాణ జిల్లాల్లోని అర్హులైన రైతులకు త్వరలో పంపిణీ చేస్తామని తెలిపారు. కోడెలను సంరక్షించి.. వ్యవసాయ పనులకు వినియోగించాలని సూచించారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ఆన్లైన్ లో అన్ని పత్రాలతో దరఖాస్తు చేసుకున్న రైతులకు పశువైద్య, ఆలయ, వ్యవసాయ శాఖ అధికారులతో ఏర్పాటు చేసిన కమిటీ ద్వారా కోడెలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. రాజన్న ప్రసాదంగా స్వీకరించి.. కోడెలను రైతులు వ్యవసాయ పనులకే వినియోగించాలని సూచించారు నిరంతరం కోడెలను పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. ఎప్పటికప్పుడు కోడెలను తనిఖీ చేస్తామని తెలిపారు. కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ రాకేష్, ఆర్డీఓ కె. ఎస్ బి. కుమారి, ఆలయ ఈఓ రమాదేవి, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, తహసీల్దార్ జయంత్ కుమార్, మున్సిపల్ కమీషనర్ లోకేష్, వ్యవసాయ, రెవెన్యూ, ఆలయ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

### పోలీస్ కమిషనరేట్ అవగాహన సదస్సు

**కరీంనగర్(హైదరాబాద్ మిర్రర్) ప్రతినిధి, జూన్,24,2026**

అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా, తెలంగాణ రాష్ట్ర యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా 'యాంటీ డ్రగ్ అవేర్నెస్ వీక్' కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా మూడవ రోజు కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని రూరల్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో దుర్షెడ్ జిల్లా పరిషద్ పాఠశాల విద్యార్థులకు మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థులతో మాదక ద్రవ్యాల దుర్వినియోగంకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేసారు.

**ముఖ్యమైన అంశాలు:**

అన్ని ప్రాంతాల్లో అవగాహన..కరీంనగర్ లోని అన్ని పోలీస్ స్టేషన్ ల పరిధిలోనూ ఈ అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తున్నట్లు సీపీ కమిషనర్ ఆఫ్ పోలీస్ తెలిపారు.యువతపై ప్రత్యేక దృష్టి: భవిష్యత్తు తరాలైన యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా రక్షించేందుకు పోలీసు శాఖ నిరంతరం అవసరమైన చర్యలు చేపడుతుందని సీపీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రూరల్ ఏసీపీ విజయకుమార్, ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి, యాంటీ నార్కోటిక్ యూనిట్ ఇన్స్పెక్టర్ రఫీక్ ఖాన్ స్థానిక కార్పొరేటర్ రవీందర్, ఎస్సై లక్ష్మారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు హెడ్ మాస్టర్ మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కొమురవెల్లి లో అంతర్ జిల్లా దొంగల ముఠా గుట్టురట్టు?

**సిద్దిపేట (హైదరాబాద్ మిర్రర్) ప్రతినిధి, జూన్,24,2026**

కొమురవెల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన చోరీ కేసును పోలీసులు చేదించారు. ఫిర్యాదారుడు సార్ల సురేష్ తన ఇంట్లో ఎవరు లేనప్పుడు, ఇంట్లో ఉన్నటువంటి బంగారు, వెండి ఆభరణాలు దొంగతనం జరిగినట్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు 30-05-2026 రోజున కొమురెల్లి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడం జరిగింది.ఈ క్రమంలో మంగళవారం 23-06-2026 న కొమురవెల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని వేచరేణి గ్రామ శివారులో గల గుర్జకుంట కమాన్ వద్ద ఎస్ఐ. టి. మహేష్ సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా సంచరిస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించారు.విచారణలో నిందితులు ఏ-1. దొంగరి రాజు ఏ-2: పొట్ట ప్రవీణ్ ఏ-3: బొద్దుల శ్రీనాథ్ మెదక్ జిల్లా కుల్చారం పోలీస్ స్టేషన్ పరిధిలో చేపల దుకాణంలో మహిళ మెడలో నుండి బంగారు పుస్తెల తాడు మరియు ఒక మొబైల్ ఫోన్‌ను అపహరించినట్లు, నిజామాబాద్ జిల్లా జక్రాన్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని మొబైల్ షాపులో నుండి హెచ్‌పీ ల్యాప్‌టాప్ మరియు సీసీ కెమెరా మానిటర్‌ను దొంగిలించినట్లు, అలాగే కొమురవెల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో తాళం వేసి ఉన్న ఇంటిలో చోరీ చేసి బంగారు ఆభరణాలు, వెండి ఆభరణాలు మరియు నగదును అపహరించినట్లు అంగీకరించారు.
దొంగిలించిన బంగారు ఆభరణాలలో కొంత భాగాన్ని హైదరాబాద్‌లో విక్రయించగా, కుల్చారం కేసుకు సంబంధించిన బంగారు పుస్తెల తాడును నిజామాబాద్‌లోని0 ఎఫ్ ఈ డి బ్యాంకులో కుదువ పెట్టినట్లు విచారణలో వెల్లడైంది.

### స్వాధీనం చేసిన వస్తువులు:

హెచ్ పి ఒక నిమిషం కంపెనీ ల్యాప్‌టాప్.
సీసీ టీవీ మానిటర్
నేరాలకు ఉపయోగించిన, పల్సర్ ఎన్ఎస్ 200 మోటార్ సైకిల్ Hî.TS16EW5296, యాక్టివా స్కూటీ నెం. TG08+8637
3 తులాల బంగారు గొలుసు.
7 గ్రాముల బంగారు ఆభరణాలు
8 తులాల వెండి పట్టగొలుసులు
1 తులం వెండి కుంకుమ్ భరణ,
తులం వెండి ఉగ్గు గిన్నె
3 మొబైల్ ఫోన్లు
మొత్తం 7 లక్షల విలువగల సొత్తు స్వాధీనం ఈ కేసును ఛేదించడంలో ప్రతిభ కనబరిచిన బి. రమేష్, సిఐ. చెరియాల, కొమురవెల్లి పోలీస్ స్టేషన్ ఎస్ఐ. టి. మహేష్ తో పాటు, సిసిఎస్ ఇన్‌స్పెక్టర్ రవీందర్,ఎస్ఐ తిరుపతి రెడ్డి మరియు సిబ్బందినీ సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్ అభినందించారు.

## నూతన అవుట్‌డోర్ అడ్వర్టైజింగ్ పాలసీ (జి.ఓ. నెం. 173)ను స్వాగతించిన టొమో

**హైదరాబాద్ జూన్ 24,(హైదరాబాద్ మిర్రర్) ప్రతినిధి, జూన్,24,2026**

హైదరాబాద్ అర్బన్ రీజియన్‌కు నూతన అవుట్‌డోర్ అడ్వర్టైజింగ్ పాలసీ (జి.ఓ. నెం. 173)ను తెలంగాణ అవుట్‌డోర్ మీడియా ఓనర్స్ అసోసియేషన్(టొమో) స్వాగతించింది. ఈ సందర్భంగా సోమజి గూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో తెలంగాణ అవుట్‌డోర్ మీడియా ఓనర్స్ అసోసియేషన్ (టామీా) అధ్యక్షుడు సయ్యద్ ఇఫ్తేఖార్ మెహ్దీ మాట్లాడుతూ, "హైదరాబాద్ అర్బన్ రీజియన్‌కు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం జి.ఓ. నెం. 173 ద్వారా ప్రవేశపెట్టిన నూతన అవుట్‌డోర్ అడ్వర్టైజింగ్ పాలసీని టామీా హర్షాతిరేకంతో స్వాగతిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ పాలసీ అవుట్‌డోర్ ప్రకటనల రంగంలో పారదర్శకత, భద్రత, బాధ్యతాయుత నిర్వహణ మరియు క్రమబద్ధమైన నియంత్రణకు ఒక కీలక ముందడుగు" అని అన్నారు.అనంతరం టామీా ప్రధాన కార్యదర్శి కె. రమేష్ మాట్లాడుతూ, "పట్టణ ప్రకటనల రంగాన్ని క్రమబద్ధీకరిస్తూ ఆర్థికాభివృద్ధికి తోడ్పడటంతో పాటు ప్రజల భద్రత, నగర సౌందర్యాన్ని పరిరక్షించే దిశగా కృషి చేసిన తెలంగాణ ముఖ్యమంత్రి శ్ర ఏ. రేవంత్ రెడ్డికి మా సంఘంహృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపింది అలాగే ఈ సమగ్ర మార్గదర్శకాలను రూపొందించి అమలు చేయడంలో కృషి చేసిన , సైబరాబాద్ మరియు మల్కాజ్‌గిరి సంబంధిత అధికారుల సేవలను కూడా అభినందిస్తున్నాము" అనితెలిపారు.సమావేశానంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

## సర్ ప్రక్రియలో పేరు తొలగింపు

### రేషన్ నిరాకరణపై సుప్రీం ఆశ్చర్యం

**న్యూఢిల్లీ,జూన్24(హైదరాబాద్ మిర్రర్) :**

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ నుంచి తొలగించబడిన వారికి రేషన్ నిరాకరిస్తూ పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టులో బుధవారం విచారణ జరిగింది. ఎస్ఐఆర్‌లో పేరు తీసేస్తే రేషన్ ఇవ్వరా అంటూ సుప్రీంకోర్టు ఆశ్చర్యం వ్యక్తం చేసింది. ఇది రాష్ట్ర పరిధిలోని ప్రత్యేక కారణాలతో కూడిన అంశం కాబట్టి.. ఆర్టికల్ 32 కింద నేరుగా సుప్రీంకోర్టుకు రాకుండా ముందుగా కోల్‌కతా హైకోర్టును ఆశ్రయించాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. దీంతో పిటిషనర్ తరఫు న్యాయవాది ఎస్. ప్రసన్న తన పిటిషన్‌ను ఉపసంహరించుకుని హైకోర్టుకు వెళ్లేందుకు అనుమతి కోరారు. రేషన్ నిరాకరణ వివాదంపై కోల్‌కతా హైకోర్టును ఆశ్రయించేందుకు పిటిషనర్‌కు స్వేచ్ఛనిస్తూ జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చీలతో కూడిన వెకేషన్ బెంచ్ ఆదేశాలు జారీ చేసింది.

## వచ్చే నెలలో ఖమేనీ అంత్యక్రియలు

### ప్రధాని మోడీని ఆహ్వానించిన ఇరాన్

**న్యూఢిల్లీ,జూన్24(హైదరాబాద్ మిర్రర్) :**

ఇరాన్ మాజీ సుప్రీం లీడర్ దివంగత ఆయతుల్లా అలీ ఖమేనీ అంత్యక్రియలకు హాజరు కావాల్సిందిగా ప్రధాని మోదీకి ఆహ్వానం అందింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో అమెరికా-ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో ఖమేనీ మరణించిన సంగతి తెలిసిందే. వచ్చే నెలలో ఖమేనీ అంత్యక్రియలు ఘనంగా జరగబోతున్నాయి. ఈ కార్యక్రమానికి హాజరు కావాల్సిందిగా ప్రధాని మోదీని ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ ఆహ్వానించారు. జులై 5 నుంచి 9వ తేదీ వరకు ఖమేనీ అంత్యక్రియలను ఇరాన్ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించనుంది. మొదట టెహ్రాన్, ఖోమ్ పట్టణాల్లో అంతిమ సంస్కారాలకు సంబంధించిన కార్యక్రమాలను నిర్వహించనున్నారు. అనంతరం ఖమేనీ స్వస్థలమైన మషాద్‌లో ఖననం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి వివిధ దేశాల నాయకులను, ప్రతినిధి బృందాలను ఇరాన్ ఆహ్వానిస్తోంది. కాగా, ఇరాన్ నుంచి వచ్చిన ఆహ్వానంపై భారత ప్రభుత్వం ఇంకా అధికారిక ప్రకటన చేయలేదు. ప్రధాని మోదీ స్వయంగా హాజరవుతారా లేదా భారత తరఫున ప్రత్యేక ప్రతినిధిని పంపుతారా అనే అంశంపై దౌత్య వర్గాల్లో చర్చ జరుగుతోంది. భారత్-ఇరాన్ మధ్య ఇంధనం, వాణిజ్యం, ప్రాంతీయ భద్రత, చాబహార్ నౌకాశ్రయం వంటి కీలక అంశాల్లో సహకారం కొనసాగుతోంది.

## ముంబైలో భారీ వర్షాలు .. సమీక్షకు దిగిన మేయర్

### అప్పడే మ్యాన్‌హోల్‌లో పడ్డ వ్యక్తి... వెంటనే రక్షించిన సిబ్బంది

**ముంబై,జూన్24(హైదరాబాద్ మిర్రర్) :**

నైరుతి రుతుపవనాలు ముంబై నగరాన్ని చేరుకున్నాయి. దీంతో నగరంలో మంగళవారం నుంచి భారీగా వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే బుధవారం ఉదయం మేయర్ రీతూ తావ్డే వర్ష పరిస్థితులను సమీక్షించటం కోసం బయటకు వచ్చారు. దాదార్, హింద్‌మాతా, గాంధీ మార్కెట్ ఏరియాల్లో పర్యటించారు. ఈ నేపథ్యంలోనే ఊహించని సంఘటన చోటుచేసుకుంది. రీతూ తావ్డే ఫుట్‌పాత్‌పై ఉండి అధికారులతో మాట్లాడుతుండగా ఓ వ్యక్తి అటు వైపు నడుచుకుంటూ వచ్చాడు.రీతూ తావ్డే కళ్ల ముందే తెరిచి ఉన్న మ్యాన్‌హోల్‌లో పడిపోయాడు. డ్రైనేజీ నీటితో పూర్తిగా కప్పబడిపోయిన మ్యాన్‌హోల్‌ను అతడు గుర్తించలేకపోయాడు. అటువైపు నడుచుకుంటూ వచ్చి అందులో పడిపోయాడు. మేయర్ వెంట ఉన్న సిబ్బంది వెంటనే స్పందించారు. అతడిని బయటకు తీసుకువచ్చారు. మ్యాన్‌హోల్‌లో పడిపోయిన ఆ వ్యక్తిని బీఎంసీలో పని చేసే పారిశుద్ధ్య కార్మికుడిగా గుర్తించారు. ఈ ఘటన నేపథ్యంలో మేయర్ అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మ్యాన్‌హోల్స్ తెరిచి ఉంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. రీతూ తావ్డే మీడియాతో మాట్లాడుతూ.. 'మ్యాన్‌హోల్ శుభ్రం చేయటం కోసం దాని మూతను తెరిచి ఉంచారు. దాని చుట్టూ హెచ్చరిక బోర్డులను కూడా ఉంచారు. రోడ్డుపై అలాంటి హెచ్చరిక బోర్డులు ఉన్నపుడు జనం జాగ్రత్తగా ఉండాలి. బీఎంసీ ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డులను, గోడలపై అతికించిన పోస్టర్లను ప్రజలు ఒకటికి రెండు సార్లు చదవాలని కోరుతున్నాను' అని అన్నారు. ప్రస్తుతం ఈ ఘటనకు సంబంధించిన వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

## 'మిర్జాపూర్: ది మూవీ' ఫస్ట్ లుక్ క్యారెక్టర్ పోస్టర్లు విడుదల

**మిర్జాపూర్:(హైదరాబాద్ మిర్రర్) ప్రతినిధి, జూన్,24,2026**

ది మూవీ టీజర్ విడుదలకు ఒక రోజు ముందు మేకర్స్ ప్రేక్షకుల్లో ఆసక్తిని మరింత పెంచేలా ఫస్ట్ లుక్ క్యారెక్టర్ పోస్టర్లను విడుదల చేశారు. మిర్జాపూర్ ప్రపంచాన్ని నిర్వచించిన 'గద్దీ', మున్నా భయ్యా, గుడ్డు భయ్యా, కాలీన్ భయ్యా పాత్రలతో రూపొందించిన ఈ పోస్టర్లు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. "గద్దీ హై తో హమ్ హై" అనే శక్తివంతమైన సందేశంతో విడుదలైన ఈ పోస్టర్లు మిర్జాపూర్ యూనివర్స్‌లోని అధికారం, వారసత్వం, ప్రత్యర్థిత్వాలను మరోసారి గుర్తు చేస్తున్నాయి.ఈ పోస్టర్ల విడుదలతో అభిమానుల్లో భారీ ఉత్సాహం నెలకొంది. మిర్జాపూర్ ప్రపంచంలోని అత్యంత ప్రభావవంతమైన పాత్రలు మళ్లీ ప్రేక్షకుల ముందుకు రానుండటంతో సోషల్ మీడియాలో విస్తృత చర్చ సాగుతోంది.అమెజాన్ ఎంజీఎం స్టూడియోస్ మరియు ఎక్సెల్ ఎంటర్‌టైన్‌మెంట్ సమర్పిస్తున్న మిర్జాపూర్: ది మూవీ చిత్రానికి గుర్మీత్ సింగ్ దర్శకత్వం వహించగా, పునీత్ కృష్ణ కథను అందించారు. రితేష్ సిద్వానీ, ఫర్హాన్ అక్తర్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి కాసిమ్ జగ్‌మాగియా, విశాల్ రామ్‌చందానీ సహ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. హిందీతో పాటు తెలుగు భాషలోనూ విడుదల కానున్న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా 2026 సెప్టెంబర్ 4న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది.

## పోలీస్ విధుల్లో నైపుణ్యాన్ని పెంపొందించేందుకు పోలీస్ డ్యూటీ మీట్

### వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన పోలీసు సిబ్బంది.

### సాంకేతిక పరిజ్ఞానం, సమర్థతతో విధులు నిర్వహించాలి- జిల్లా ఎస్పీ డి.జానకి

**మహబూబ్ నగర్(హైదరాబాద్ మిర్రర్) ప్రతినిధి, జూన్,24,2026**

జిల్లా పోలీసు సిబ్బందిలో విధి నిర్వహణ సామర్థ్యం, సాంకేతిక నైపుణ్యాలు మరియు వృత్తిపరమైన ప్రతిభను మరింత మెరుగుపరిచే లక్ష్యంతో జిల్లా స్థాయిలో పోలీస్ డ్యూటీ మీట్ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ డి.జానకి పర్యవేక్షణలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పోలీసు శాఖలో కీలకమైన పలు విభాగాలకు సంబంధించిన పోటీలను నిర్వహించారు.శాస్త్రీయ ఆధారాల సేకరణ, సంఘటన స్థల పరిశీలన, సాక్ష్యాధారాల పరిరక్షణ వంటి అంశాల్లో సిబ్బంది ప్రతిభను పరీక్షించారు. అనుమానాస్పద వస్తువులను గుర్తించడం, భద్రతా తనిఖీలు నిర్వహించడం, అత్యవసర పరిస్థితుల్లో వేగంగా స్పందించే సామర్థ్యాన్ని అంచనా వేశారు.డాగ్ స్క్వాడ్ బృందాలు తమ శిక్షణా నైపుణ్యాలు, ట్రాకింగ్ సామర్థ్యం, అనుమానితులను గుర్తించే ప్రతిభను ప్రదర్శించాయి. పోలీసు విధుల్లో డాగ్ స్క్వాడ్ పాత్ర ఎంతో కీలకమని ఈ సందర్భంగా వెల్లడైంది. సిబ్బంది కంప్యూటర్ పరిజ్ఞానం, డిజిటల్ టెక్నాలజీ వినియోగం, డేటా నిర్వహణపై తమ నైపుణ్యాలను ప్రదర్శించారు. ఆధునిక పోలీసింగ్లో కంప్యూటర్ పరిజ్ఞానం ఎంతో అవసరమని అధికారులు తెలిపారు.

# రంగస్థలం తరవాత అంతటి సినిమా పెద్ది

## ఎంతో కష్టపడితేే తప్ప ఇంతగా ప్రేక్షకులు ఆదరించరు

## చరణ్ నటనను చూసి పుత్రోత్సాహం ఆస్వాదిస్తున్నా

## దర్శకుడు బుచ్చిబాబును అభినందించిన చిరు



నటుడిగా ఎంతో పరిపక్వత, పరిపూర్ణతని ప్రదర్శిస్తున్న రామ్‌చరణ్‌ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా. తండ్రిగా గర్వపడుతున్నానని అగ్ర కథానాయకుడు చిరంజీవి అన్నారు. ఆయన ముఖ్య అతిథిగా మంగళవారం రాత్రి హైదరాబాద్‌లో 'పెద్ది' విజయోత్సవం జరిగింది. రామ్ చరణ్ కథానాయకుడిగా నటించిన చిత్రమిది. జాన్వీ కపూర్ కథానాయిక. బుచ్చిబాబు సానా దర్శకత్వం వహించారు. వెంకట సతీశ్ కిలారు నిర్మాత. ఈ వేడుకలో చిత్రబృందం, పంపిణీదారులు, ప్రదర్శనకారులకి జ్ఞాపికలు ప్రదానం చేశారు. అనంతరం చిరంజీవి మాట్లాడుతూ 'పెద్ది తరహా సినిమాలు రావాలి, పరిశ్రమ సుభిక్షంగా ఉండాలి. పెద్ది చూస్తూ భావోద్వేగానికి గురయ్యాను. అలాంటి అనుభూతినిచ్చే సినిమాలు అరుదుగా వస్తుంటాయి. ఆ కథా ప్రపంచంలో లీనమై ఉద్వేగానికి గురయ్యాను. పాత్రలతోపాటు బాధని అనుభవించా. ఇంత శక్తిమంతమైన, భావోద్వేగమైన కథ, పాత్రలకు చరణ్ న్యాయం చేస్తారని నమ్మిన దర్శకుడు బుచ్చిబాబుకు కృతజ్ఞతలు. సుకుమార్ తీసిన 'రంగస్థలం' చూసి రామ్‌చరణ్ ఎంత బాగా చేశాడో అన్నారు. అలాంటి రంగస్థలం రావాలంటే ఎన్నేళ్లు పడుతుందో అనుకున్నాం. పెద్దిలాంటి సినిమా ఇంత తొందరగా వస్తుందని ఊహించలేదు. ఆ విషయంలో చరణ్ చాలా అదృష్టవంతుడు. తను ప్రేక్షకుల్ని అంతగా కట్టిపడేయడానికి కారణం పాత్రని కఠోరంగా నమ్మడమే ప్రతి ఒక్కరికీ ఓ ధ్యేయం ఉండాలి. ఆ లక్ష్యంవైపు వెళ్లేందుకు శారీరకంగా శ్రమించాలి. ఎలా కష్టపడాలో ఈ సినిమాతో రామ్‌చరణ్ నిరూపించాడు. అత్యున్నతమైన నటన అని ప్రేక్షకులు మెచ్చుకున్నారంటే దాన్ని మించిన పురస్కారం మరొకటి ఉండదన్నారు. ఇప్పుడు చిరంజీవికాదు... చరణ్‌జీవి. ప్రధానితో కలిసి ఈమధ్యే పాల్గొన్న ఓ కార్యక్రమంలో చరణ్‌ని న్యూ ఏజ్ మెగాస్టార్ అన్నారు. ఇకపై చరణ్‌ను ముందుంచి నేను వెనుక ఉండటం సరైనది. బిడ్డలు ఎదిగినప్పుడు పొందే ఆనందం అంతా ఇంతా కాదు. 'రంగస్థలం' తర్వాత నేను పొందింది కొంతే, 'పెద్ది' తర్వాత వంద శాతం పుత్రోత్సాహాన్ని ఆస్వాదిస్తున్నానని అన్నారు. 'పెద్ది' సినిమాలోని నటీనటులు, పనిచేసిన సాంకేతిక బృందాన్ని అభినందించారు. బుచ్చిబాబు సానా మాట్లాడుతూ 'తొలి రోజు రామ్‌చరణ్‌కు కథ చెప్పడానికి వెళ్లినప్పుడు 'ఈ పెద్ది పాత్ర అందరూ ఇంటికి తీసుకెళ్లేలా ఉండాలి' అనుకున్నా. రామ్‌చరణ్ తన నటనతో ఆ కథని అందరూ ఇంటికి తీసుకెళ్లేలాగే చేశారు. అందుకు కృతజ్ఞతలు. 'పెద్ది' ద్వితీయార్ధంలో ఆయనలోని నటుడు తప్ప మరొకటి కనిపించదు. ఎంతగా ఊహించుకున్నారో, అంతకు పదిరెట్లు ఎక్కువే చేశారు. అందుకు జీవితాంతం రుణపడి ఉంటాను. సుకుమార్ శిష్యుడు అనిపించుకోవడమే నాకు ఇష్టం' అన్నారు. ఈ కార్యక్రమంలో సుకుమార్, అనిల్ రావిపూడి, రవిశంకర్ యలమంచిలి, అనంతశ్రీరామ్, రత్నవేలు, ఇషాన్ సక్సేనా, సాహు గారపాటి, గీత రచయిత బాలాజీ, కాస్ట్యూమ్ డిజైనర్ ఏకాంబరం తదితరులు పాల్గొన్నారు. రామ్‌చరణ్ మాట్లాడుతూ 'కొన్ని విజయాలు చాలా ఆనందాన్నిస్తాయి. ఈ విజయం నా జీవితాన్ని మార్చేసింది. ఇన్ని సినిమాలకు నాకు వచ్చిన ప్రేమ, అభిమానం వేరు, ఈ సినిమాతో అందరూ చూపించిన అభిమానం వేరు. నా హృదయంలో నిలిచిపోయే విజయాన్నిచ్చారు. రామ్‌చరణ్‌ని మరిచిపోయే పెద్దినే గుర్తు పెట్టుకుంటారేమో అని భయమేస్తోంది. నా ఇంట్లోనే నేనది అనుభవించా. నా కూతురు క్లీంకారా 'పెద్ది' విడుదలయ్యేవరకూ నాన్న నాన్న... అనే పిలిచేది. ఇప్పుడు పెద్ది, పెద్దినాన్న అని పిలుస్తోందని నవ్వుతూ అన్నారు. ఇంత పెద్ద అందమైన జ్ఞాపకాన్ని ఇచ్చిన దర్శకుడు బుచ్చిబాబుకు చాలా కృతజ్ఞతలు. సాంకేతిక బృందం అంతా గొప్పగా పనిచేసిందని అన్నారు.




## చరణ్‌పై మోడీ ప్రశంసలతో పులకించా

### ఎక్స్ వేదికగా చిరంజీవి ఆనందోత్సాహం

మెగాస్టార్ చిరంజీవి తన కుమారుడు రామ్ చరణ్‌పై ప్రశంసల వర్షం కురిపించారు. ఇటీవల 'పెద్ది' సినిమాతో సూపర్ హిట్‌ను అందుకుని టాప్ ట్రెండింగ్‌లో ఉన్న రామ్ చరణ్ రిపబ్లిక్ టీవీ నిర్వహించిన ఒక ప్రతిష్టాత్మక కార్యక్రమంలో గెస్ట్‌గా పాల్గొన్నారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరైన ప్రధాని నరేంద్ర మోదీ రామ్ చరణ్‌ను న్యూ ఏజ్ మెగాస్టార్ అని సంబోధించారు. దీనిపై చిరంజీవి సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ సుమతీ శతక పద్యంతో తన పోస్ట్‌ను ప్రారంభించారు. 'పుత్రోత్సాహము తండ్రికి పుత్రుడు జన్మించినపుడే పుట్టదు, జనులా పుత్రుని గనుగొని పొగడగా, పుత్రోత్సాహంబు నాడు పొందుర సుమతీ'. అని రాస్తూ కొడుకు పుట్టగానే తండ్రికి నిజమైన సంతోషం కలగదని, సమాజంలో ఆ కొడుకు గొప్పతనాన్ని చూసి జనాలు మెచ్చుకున్నప్పుడే ఆ తండ్రికి నిజమైన ఆనందం కలుగుతుందని వివరించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొన్న కార్యక్రమంలో రామ్ చరణ్‌ను న్యూ ఏజ్ మెగాస్టార్ అని సంబోధించడం ఎంతో ఆనందాన్ని కలిగించిందని చిరంజీవి తెలిపారు. ఇలాంటి ప్రతిష్టాత్మక వేదికలపై చరణ్‌కు లభిస్తున్న గుర్తింపు, గౌరవం చూస్తుంటే ఒక తండ్రిగా గర్వంగా ఉందన్నారు. తన కృషి, అంకితభావం, నటనతో ప్రేక్షకుల అభిమానాన్ని మాత్రమే కాదు, దేశవ్యాప్తంగా విశేషమైన గుర్తింపును కూడా సంపాదించుకోవడం నిజంగా సంతోషకరమని పేర్కొన్నారు. ఇంకా మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తూ తెలుగు సినిమా ఖ్యాతిని ప్రపంచవ్యాప్తంగా మరింత విస్తరించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని చిరంజీవి ఎక్స్ వేదికగా రాసుకొచ్చారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన పోస్ట్ వైరల్‌గా మారింది.

## శ్రద్ధాకపూర్ ప్రధాన పాత్రలో ఈత




బాలీవుడ్ స్టార్ హీరోయిన్ శ్రద్ధా కపూర్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'ఈత' అధికారిక టీజర్ విడుదలైంది. 'ఛావా' చిత్రంతో భారీ విజయాన్ని అందుకున్న దర్శకుడు లక్ష్మణ్ ఉటేకర్ ఈ బయోపిక్ డ్రామాకు దర్శకత్వం వహిస్తున్నారు. మహారాష్ట్రకు చెందిన ప్రముఖ జానపద, లావణి నృత్య కళాకారిణి విఠాబాయి నారాయణగాంకర్ జీవిత కథ ఆధారంగా ఈ సినిమా రూపొందుతోంది. దినేష్ విజన్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో రణదీప్ హుడా కీలక పాత్ర పోషిస్తున్నారు. తాజాగా విడుదలైన టీజర్‌లో శ్రద్ధా కపూర్ మునుపెన్నడూ చూడని పాత్రలో కనిపించి ఆకట్టుకున్నారు. గర్భవతిగా ఉండి కూడా స్టేజ్ పై నృత్యం చేయడం, ప్రసవ వేదన అనుభవిస్తూనే కళ కోసం రంగస్థలంపైకి రావడం వంటి భావోద్వేగ సన్నివేశాలు టీజర్‌లో హైలైట్‌గా నిలిచాయి. 'మంచంపై పడి చనిపోతే నన్ను ఒక నిస్సహాయురాలిగా గుర్తుంచు కుంటారు. అదే నృత్యం చేస్తూ చనిపోతే ఒక చరిత్రగా నిలిచిపోతాను' అంటూ శ్రద్ధా కపూర్ చెప్పే డైలాగ్ రోమాలు నిక్కబొడుస్తున్నాయి. ఇక ఈ చిత్రం 2026 ఆగస్టు 28న థియేటర్లలో విడుదల కానుంది. టీజర్ ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా ట్రెండ్ అవుతోంది.

## మాట్లాడినా..మాట్లాడకున్నా తప్పే..అవుతోంది

### ధర్మన్ సినిమా లాంచ్‌లో రజనీకాంత్ ఆవేదన



తనపై జరుగుతున్న ట్రోలింగ్ గురించి అసహనం వ్యక్తం చేశాడు నటుడు సూపర్ స్టార్ రజనీకాంత్. తాజాగా చెన్నైలో జరిగిన 'ధర్మన్' సినిమా లాంచ్ కార్యక్రమంలో మాట్లాడిన ఆయన, బహిరంగంగా మాట్లాడాలంటే ఇప్పుడు భయంగా ఉందని చెప్పారు. తాను మాట్లాడినా సమస్యే, మౌనంగా ఉన్నా సమస్యే అవుతోందని రజినీకాంత్ ఆవేదన వ్యక్తం చేశారు. వేదికపైకి మాట్లాడమని పిలిస్తే భయంగా ఉందని, ఎందుకంటే తాను మాట్లాడితే అది తనకు కాకపోయినా మీకు సమస్య అవుతుందని ఆయన అన్నారు. ఒకవేళ మౌనంగా ఉంటే మౌనంగా ఎందుకు ఉన్నాడు అని ఎగతాళి చేస్తారని చెప్పారు. అదే మాట్లాడితే ఇప్పుడు ఎందుకు మాట్లాడాడు, అసలు మాట్లాడకుండా ఉండాల్సింది అని విమర్శిస్తారని తెలిపారు. ఇక చాలా ఏళ్ల తర్వాత తనకు ఒక విషయం అర్థమైందని, మనల్ని ఇష్టపడని వాళ్లకు మనం ఏం చేసినా నచ్చదని, ఇష్టపడేవాళ్లు మనం ఏం చేసినా నచ్చుతుందని అనుకోవడం మూర్ఖత్వమని రజినీ అన్నారు. ప్రతి ఒక్కరూ మనల్ని మెచ్చుకుంటారని ఆశించడం సరికాదని, జాగ్రత్తగా ఉండాలని ఆయన సూచించారు. ఇక సినిమాల విషయానికి వస్తే, రజినీకాంత్ 'ధర్మన్' చిత్ర షూటింగ్ గురువారం నుంచి ప్రారంభించబోతున్నారు. ఈ సినిమాను కమల్ హాసన్ నిర్మిస్తుండగా అశ్వత్ మారిముత్తు దర్శకత్వం వహించబోతున్నాడు. తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్‌కు సూపర్‌స్టార్ రజినీకాంత్ బహిరంగంగా పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పలేదంటూ సోషల్ మీడియాలో వస్తున్న విమర్శలపై రజినీకాంత్ స్పందించారు. 'ధర్మన్' లాంచ్ కార్యక్రమంలో ఆయన ఈ వివాదానికి తెరదించారు. ఈ కార్యక్రమం ముగిసిన తర్వాత మీడియా అడిగిన ప్రశ్నకు రజినీకాంత్ బదులిస్తూ, తామిద్దరం ఇప్పటికే వ్యక్తిగతంగా మాట్లాడుకున్నామని దీనిపై చర్చలు అవసరం లేదని తెలిపాడు. జూన్ 22న ముఖ్యమంత్రి విజయ్ 52వ పుట్టినరోజు సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీతో పాటు, కమల్ హాసన్, కీర్తి సురేష్, ఖుష్బూ సుందర్, మోహన్‌లాల్, త్రిష సహా పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు బహిరంగంగా శుభాకాంక్షలు తెలిపారు. అయితే విజయ్‌కి రజినీకాంత్ విష్ చేయకపోవడంపై కొందరు ట్రోల్స్ చేయడం మొదలుపెట్టారు. గతంలో విజయ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసినప్పుడు కూడా రజినీకాంత్ బహిరంగంగా స్పందించకపోవడంతో ట్రోల్‌కి గురికాగా.. మరోసారి ఆయనను టా÷–గ్గ÷ట్ చేశారు నెటిజన్లు. అయితే తాజాగా ఈ వివాదానికి ముగింపు పలికాడు రజినీకాంత్.

## 'గాసిప్' సినిమా చూడాల్సిందే



మనం సరదాగా మాట్లాడే మాటలు ఇతరుల జీవితాల్ని ఎలా ప్రభావితం చేస్తాయో తెలియాలంటే మా 'గాసిప్' సినిమా చూడాల్సిందే' అంటున్నారు దర్శకుడు వైభవ్ కౌండిన్య. ఆయన తెరకెక్కించిన ఈ చిత్రంలో రాశీ సింగ్ ప్రధాన పాత్ర పోషించగా.. యతి రేమెళ్ల నిర్మించారు. రవివర్మ, మహేశ్ యడ్లపల్లి, పృథ్వీ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమా ఈ నెల 26న థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలోనే దర్శకుడు సాయికిరణ్ అడివి ఇటీవల హైదరాబాద్‌లో ట్రైలర్‌ని విడుదల చేశారు. ఈ సందర్భంగా దర్శకుడు వైభవ్ కౌండిన్య మాట్లాడుతూ.. 'మాటకు చాలా శక్తి ఉంది. ఒక మాట మనిషిని నిలబెట్టగలదు. అదే మాట అతడిని కూల్చగలదు. అందుకే ఇతరుల గురించి మాట్లాడేటప్పుడు బాధ్యత ఉండాలని సందేశాన్నిచ్చే చిత్రమిది. నా జీవితంలో.. నా మిత్రుల జీవితాల్లో జరిగిన కొన్ని నిజ సంఘటనలు దీంట్లో ఉన్నాయి. ఇదొక మంచి భావోద్వేగభరిత ప్రయాణం. కచ్చితంగా అందర్నీ ఆలోచింపజేస్తుంది' అన్నారు. 'ఇది నాకెంతో ప్రత్యేకమైన సినిమా. ఒక చిన్న గాసిప్ ఓ వ్యక్తి జీవితాన్ని ఎలా తలకిందులు చేస్తుందో చూపించే కథ. దీన్ని థియేటర్లలో చూసి ఆదరించాలని కోరుకుంటున్నా' అన్నారు నటి రాశీ సింగ్.

## వారణాసి షూటింగ్‌కు మహేశ్‌బాబు బ్రేక్

### మళ్లీ జూలై 1 నుంచి పాల్గొంటారని సమాచారం



సూపర్ స్టార్ మహేష్ బాబు, దర్శకధీరుడు రాజమౌళి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక చిత్రం 'వారణాసి' సినిమాకు సంబంధించిన ప్రతి అప్‌డేట్ అభిమానుల్లో ఆసక్తిని పెంచుతోంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్‌లో బిజీగా ఉన్న మహేష్ బాబు తాజాగా చిన్న విరామం తీసుకుని కుటుంబ సభ్యులతో కలిసి వెకేషన్‌కు వెళ్లడం చర్చనీయాంశంగా మారింది. రీసెంట్‌గా హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో మహేష్ బాబు తన భార్య నమ్రత, కుమారుడు గౌతమ్, కుమార్తె సితారలతో కలిసి కనిపించారు. ఎయిర్‌పోర్ట్‌లో కుటుంబంతో కలిసి కనిపించిన వీడియోలు, ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. దీంతో 'వారణాసి' షూటింగ్‌కు మహేష్ బాబు తాత్కాలికంగా బ్రేక్ ఇచ్చినట్లు స్పష్టమైంది. సినీ వర్గాల సమాచారం ప్రకారం, మహేష్ బాబు జూలై 1నుంచి మళ్లీ 'వారణాసి' షూటింగ్‌లో పాల్గొననున్నారని తెలుస్తోంది. వరుసగా నెలల తరబడి షూటింగ్‌లో పాల్గొన్న అనంతరం కుటుంబంతో కొంత సమయం గడపాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. ఇక ఈ చిత్రంలో మహేష్ బాబు పాత్రల గురించి వస్తున్న వార్తలు అభిమానుల్లో మరింత ఆసక్తిని పెంచుతున్నాయి. ఈ సినిమాలో ఆయన 'రుద్ర' పాత్రలో కనిపించడమే కాకుండా, శ్రీరాముడి పాత్రలో కూడా ద్విపాత్రాభినయం చేస్తున్నారనే ప్రచారం జరుగుతోంది. ముఖ్యంగా యాక్షన్ ఎపిసోడ్లు, అడ్వెంచర్ సన్నివేశాలు సినిమా ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయని టాక్ వినిపిస్తోంది. బాలీవుడ్ స్టార్ హీరోయిన్ ప్రియాంక ఈ చిత్రంలో 'మందాకిని' పాత్రలో కనిపించనుంది. భారీ బ్జడెట్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రం భారతీయ సినీ చరిత్రలోనే అత్యంత ఖరీదైన ప్రాజెక్టులలో ఒకటిగా నిలవనుంది. ముఖ్యంగా ఈ చిత్రాన్ని పూర్తిగా ఐమాక్స్ ఫార్మాట్‌లో చిత్రీకరిస్తున్నట్లు సమాచారం. అంతర్జాతీయ స్థాయి విజువల్స్, సాంకేతిక విలువలతో రూపొందుతున్న ఈ సినిమాను పలు భారతీయ భాషలతో పాటు విదేశీ భాషల్లో కూడా విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది.

## బోనీకపూర్ ఇంట్లో పెళ్లి సందడి



బాలీవుడ్‌లో మరో స్టార్ వెడ్డింగ్‌కు రంగం సిద్ధమైంది. ప్రముఖ నిర్మాత బోనీ కపూర్ కుటుంబంలో పెళ్లి బాజాలు మోగుతున్నాయి. ఆయన పెద్ద కుమార్తె అన్షులా కపూర్ వివాహ వేడుకలు ముంబైలో ఘనంగా ప్రారంభమయ్యాయి. తన లాంగ్‌టైమ్ బాయ్‌ఫ్రెండ్ రోహన్ థక్కర్‌తో అన్షులా త్వరలోనే వివాహ బంధంలోకి అడుగుపెట్టనుండగా, ప్రస్తుతం ప్రీ వెడ్డింగ్ వేడుకలు కుటుంబ సభ్యుల మధ్య సందడిగా సాగుతున్నాయి.గత ఏడాది న్యూయార్క్‌లో సన్నిహితుల సమక్షంలో నిశ్చితార్థం చేసుకున్న అన్షులా–రోహన్ జంట ఇప్పుడు జూలై 6న పెళ్లి పీటలెక్కబోతోంది. దీంతో కపూర్ కుటుంబంలో ఇప్పటికే పెళ్లి సందడి మొదలైంది. ఈ వివాహ వేడుకల తొలి కార్యక్రమంగా ముంబైలో సంప్రదాయబద్ధంగా 'మాతా కీ చౌకీ' పూజను నిర్వహించారు. వరుడు రోహన్ థక్కర్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో జరిగిన ఈ పూజలో ఇరు కుటుంబాల సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దిగిన ఫొటోలను అన్షులా సోషల్ మీడియాలో పంచుకుంటూ, 'ప్రేమ, కుటుంబం, దేవుని ఆశీస్సులతో మా కొత్త ప్రయాణం ప్రారంభమవుతోంది' అంటూ భావోద్వేగ పోస్ట్ చేసింది.అన్షులా పెళ్లి వేడుకల్లో అన్నయ్య అర్జున్ కపూర్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నారు. తల్లి మోనా శౌరీ కపూర్ మరణం తర్వాత అన్షులాకు అర్జున్ కపూరే అండగా నిలిచారు. చెల్లెలి బాధ్యతలను తన భుజాలపై వేసుకుని కుటుంబానికి పెద్దగా వ్యవహరించిన అర్జున్, ఇప్పుడు ఆమె పెళ్లి ఏర్పాట్లను కూడా దగ్గరుండి చూసుకుంటున్నారు. శ్రీదేవి మరణం తర్వాత ఈ నలుగురు తోబుట్టువులు మరింత దగ్గరయ్యారు. ఇప్పుడు అన్షులా పెళ్లి వేడుకల్లో ఆ అనుబంధం స్పష్టంగా కనిపిస్తోంది.జాన్వీ కపూర్, ఖుషీ కపూర్‌లు పెళ్లి ఏర్పాట్లలో చురుకుగా పాల్గొంటూ అక్కకు అండగా నిలుస్తున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి సందడి చేస్తూ, డాన్స్‌లు చేస్తూ వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా మారారు. సోనమ్ కపూర్, రియా కపూర్‌లతో కలిసి ఒకే ఫ్రేమ్‌లో కనిపించిన ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# ఇన్‌స్టాలో పంత్ ఆసక్తికర పోస్ట్..!



ఢిల్లీ క్యాపిటల్స్ జట్టులోకి అధికారికంగా స్వాప్ అయిన తర్వాత రిషభ్ పంత్ సోషల్ మీడియాలో ఆసక్తికర పోస్ట్ పెట్టాడు. లక్నో సూపర్ జెయింట్స్ తనకు వీడ్కోలు పలుకుతూ పెట్టిన పోస్ట్‌ను షేర్ చేస్తూ.. 'థాంక్యూ టీమ్' అని రాసుకొచ్చాడు. రూ. 27 కోట్ల రికార్డు ధరతో లక్నోలో చేరిన పంత్.. కెప్టెన్‌గా, ఆటగాడిగా విఫలం కావడంతో జట్టు పాయింట్ల పట్టికలో అట్టడుగుకు పడిపోయింది. ఈ క్రమంలోనే కుల్‌దీప్ యాదవ్‌తో ట్రేడ్ ద్వారా పంత్ రూ. 12 కోట్ల జీతాన్ని తగ్గించుకుని మళ్లీ ఢిల్లీ క్యాపిటల్స్‌లోకి రీఎంట్రీ ఇచ్చాడు. ఐపీఎల్‌లో అత్యధిక ధర పలికిన ఆటగాడిగా రికార్డు క్రియేట్ చేసిన రిషభ్ పంత్.. రెండేళ్ల తర్వాత లక్నో సూపర్ జెయింట్స్‌ను వీడాడు. ఐపీఎల్ 2025 వేలంలో లక్నో.. రిషభ్ పంత్‌ను రూ. 27 కోట్లకు దక్కించుకుంది. కెప్టెన్‌ను చేసింది. అయితే ఆటగాడిగా, కెప్టెన్‌గా దారుణంగా విఫలమయ్యాడు. దీంతో లక్నో సూపర్ జెయింట్స్.. పంత్‌ను వదిలేసింది. స్వాప్ డీల్‌లో భాగంగా ఢిల్లీ క్యాపిటల్స్ నుంచి కుల్‌దీప్ యాదవ్‌ను తెచ్చుకుని.. రిషభ్‌ను ఇచ్చేసింది. అయితే ఇది జరిగిన తర్వాత ఈ వికెట్ కీపర్ ఆసక్తికర పోస్టు పెట్టాడు. స్పిన్నర్ కుల్‌దీప్ యాదవ్‌తో ట్రేడ్ తర్వాత.. అతడు సోషల్ మీడియాలో ఓ పోస్టు పెట్టాడు. లక్నో సూపర్ జెయింట్స్ వీడ్కోలు పోస్ట్‌ను షేర్ చేస్తూ.. 'థాంక్యూ టీమ్' అని రాసుకొచ్చాడు. దీంతో పంత్‌కు, లక్నో సూపర్ జెయింట్స్‌కు మధ్య బంధం తెరపడినట్లయింది. ఐపీఎల్ 2025 సీజన్‌కు ముందు లక్నోలో చేరిన అతడు.. ఐపీఎల్ 2026 పూర్తయిన కొన్ని రోజులకే ఆ ఫ్రాంచైజీని వీడాడు. ఐపీఎల్‌లో లక్నో సూపర్ జెయింట్స్ తరఫున పంత్.. ఆశించిన మేర రాణించలేకపోయాడు. ఎన్నో అంచనాలతో కొత్త ఫ్రాంచైజీలో చేరిన అతడు.. అంచనాలను అందుకోలేదు. ఐపీఎల్ 2025లో లక్నో.. ఆరు విజయాలు, ఎనిమిది ఓటములతో పాయింట్ల పట్టికలో ఏడో స్థానంలో నిలిచింది. తర్వాతి సీజన్ మరింత కష్టంగా మారింది. పంత్ నాయకత్వంలోని జట్టు 14 మ్యాచ్‌లలో కేవలం నాలుగు విజయాలతో పాయింట్స్ టేబుల్‌లో అట్టడుగు స్థానానికి పరిమితమైంది. ఐపీఎల్ 2025లో పంత్ 14 మ్యాచ్‌లలో 269 పరుగులు చేశాడు. ఐపీఎల్ 2026లో 312 పరుగులు చేశాడు. ఇందులో ఒకే అర్ధశతకం ఉంది. ఇక తాజా ట్రేడ్ ద్వారా పంత్ జీతంలో భారీ కోత పడింది. అతడు తన ఐపీఎల్ జీతంలో ఏకంగా రూ. 12 కోట్లు తగ్గించుకున్నాడు. రూ. 15 కోట్లకు ఢిల్లీ క్యాపిటల్స్‌లో చేరిపోయాడు. 2016 నుంచి 2024 మధ్య ఎనిమిది సీజన్ల పాటు తాను ఆడిన ఫ్రాంచైజీతో అతడు మళ్లీ జతకట్టాడు. ఐపీఎల్ 2025 మెగా వేలంలోకి వెళ్లే ముందు పంత్ ఢిల్లీ తరఫున 111 మ్యాచ్‌లు ఆడాడు. అలాగే 2021 నుంచి 2024 వరకు జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించి, 43 మ్యాచ్‌లలో జట్టును నడిపించాడు.

# టీజీ20 లీగ్‌లో తొలి సెంచరీ బాదిన అమన్ రావు



హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'టీజీ20 లీగ్ 2026' టోర్నీలో సరికొత్త రికార్డు నమోదైంది. టోర్నమెంట్‌లో మొట్టమొదటి సెంచరీ నమోదై ప్రేక్షకులను అలరించింది. మెదక్ ఫాల్కన్స్‌తో జరుగుతున్న లీగ్ మ్యాచ్‌లో వరంగల్ వారియర్స్ ఓపెనర్, కెప్టెన్ అమన్ రావు పేరాల సిక్సర్లు, ఫోర్ల వర్షం కురిపిస్తూ మైదానంలో విధ్వంసం సృష్టించాడు. కేవలం 32 బంతుల్లోనే అమన్ శతకాన్ని బాదాడు. తద్వారా ఈ సరికొత్త లీగ్ టోర్నీలో సెంచరీ సాధించిన మొట్టమొదటి బ్యాటర్‌గా చరిత్ర పుటల్లోకెక్కాడు.మ్యాచ్ ఆరంభం నుంచే అమన్ రావు భారీ షాట్లతో విరుచుకుపడుతూ స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. ఇన్నింగ్స్ తొలి ఓవర్లలోనే రెండు సిక్సర్లు బాదిన అమన్, ఆ తర్వాత కూడా తన జోరును ఏమాత్రం తగ్గించలేదు. ముఖ్యంగా సయ్యద్ ఖాజీ అబ్బాస్ వేసిన ఇన్నింగ్స్ ఆరో ఓవర్లో అమన్ ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. ఆ ఓవర్లో వరుసగా 4, 6, 6, 4, 6, 6 బాది స్టేడియాన్ని హోరెత్తించాడు. ఈ క్రమంలోనే కేవలం 17 బంతుల్లోనే తన హాఫ్ సెంచరీని పూర్తి చేసుకున్నాడు.అర్ధ సెంచరీ తర్వాత కూడా మెదక్ ఫాల్కన్స్ బౌలర్లను అమన్ రావు ఓ ఆట ఆడుకున్నాడు. టీమిండియా స్టార్ ప్లేయర్ తిలక్ వర్మ వేసిన ఏడో ఓవర్లో చివరి మూడు బంతులకు వరుసగా 6, 4, 4 బాదాడు. అనంతరం రవితేజ వేసిన ఎనిమిదో ఓవర్లో హ్యాట్రిక్ ఫోర్లతో విరుచుకుపడ్డాడు. చివరకు సాయి వరుణ్ బౌలింగ్‌లో (9.4 ఓవర్ వద్ద) ఫోర్ బాదడం ద్వారా అమన్ రావు తన అద్భుతమైన సెంచరీ మార్కును అందుకున్నాడు. అమన్ రావు ఆడిన ఈ మెరుపు ఇన్నింగ్స్ టీజీ20 లీగ్‌కే ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# వైభవ్ యూకేలో అరంగేట్రం చేస్తే అది చరిత్రే:

## భారత్, ఐర్లాండ్ మాజీ ఆటగాడు నరసింహారావు



టీమ్?ఇండియా యువ జట్టు ఐర్లాండ్ పర్యటనకు వెళ్లింది. జూన్ 26న బెల్ఫాస్ట్‌లో జరగనున్న మొదటి టీ20 మ్యాచ్ ద్వారానే వైభవ్ సూర్యవంశీ అంతర్జాతీయ క్రికెట్‌లోకి అరంగేట్రం చేయనున్నారు. ఈ మ్యాచ్?లో క్రీజులోకి దిగితే అది చరిత్రే అవుతుందని, ఈ వండర్ కిడ్ అరంగేట్రం కోసం యూరోప్ క్రికెట్ ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారని మాజీ క్రికెటర్ ఎంవీ నరసింహారావు పేర్కొన్నారు. ఈమేరకు ఆయన ఆసక్తికరమైన విషయాలు పంచుకున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఈ కుర్రాడికి ఉన్న క్రేజ్ గురించి ఆయన చెప్పిన మాటలు ఇప్పుడు సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతున్నాయి. కేవలం మన దేశంలోనే కాకుండా విదేశాల్లో కూడా వైభవ్ బ్యాటింగ్ చూడటానికి జనాలు ఎంతగానో ఎదురుచూస్తున్నారని క్లారిటీ ఇచ్చారు.ఎంవీ నరసింహారావుకు భారత్, ఐర్లాండ్ రెండు దేశాల తరఫున ఆడిన అరుదైన రికార్డు ఉంది. మన దేశానికి నాలుగు టెస్టులు ఆడిన ఆయన 1986-87లో హైదరాబాద్‌కు రంజీ ట్రోఫీ అందించారు. ఆ తర్వాత 1990లలో ఐర్లాండ్ జాతీయ జట్టుకు ఆడారు. రిటైర్మెంట్ తర్వాత కోచ్‌గా మారి ఐర్లాండ్‌లో ఇయాన్ మోర్గాన్ లాంటి వారికి శిక్షణ ఇచ్చారు. హైదరాబాద్‌లో తొలి అకాడమీ పెట్టి వీవీఎస్ లక్ష్మణ్ మిథాలీ రాజ్ తిలక్ వర్మలకు కోచింగ్ ఇచ్చారు. ఇలా మూడున్నర దశాబ్దాల సేవలకు గాను బ్రిటీష్ ప్రభుత్వం నుంచి ఎంబీఈ పురస్కారం అందుకున్న తొలి భారతీయ టెస్ట్ క్రికెటర్‌గా నిలిచారు. అందుకే రెండు దేశాలతో అనుబంధం ఉన్న ఆయన మాటలకు ఇప్పుడు ప్రాధాన్యం ఏర్పడింది.ఐర్లాండ్‌లోని బెల్ఫాస్ట్ స్టేడియంలో కేవలం ఏడు వేల సీట్లు మాత్రమే ఉన్నాయి. కానీ వైభవ్ ఆటను డైరెక్ట్‌గా చూసేందుకు పారిస్ లాంటి ఇతర దేశాల నుంచి కూడా అభిమానులు భారీ సంఖ్యలో తరలివస్తున్నారని నరసింహారావు చెప్పారు. ఈ మ్యాచ్ కోసం టికెట్లకు మంచి డిమాండ్ ఏర్పడిందని నిర్వాహకులు కూడా సీట్లు పెంచే ఆలోచనలో ఉన్నారని తెలిపారు. ఈ పదిహేనేళ్ల వయసులో అతను అరంగేట్రం చేస్తే అది కచ్చితంగా ఒక రికార్డ్ అవుతుందని ఆయన ప్రశంసించారు. గడిచిన పది రోజులుగా ఐర్లాండ్ అంతటా వైభవ్ పేరు గట్టిగా మారుమోగుతోందని ఈ కుర్రాడి ఆటను కళ్లారా చూసేందుకు జనాలు ఎంతో ఉత్సాహంగా ఉన్నారని ఆయన వివరించారు.ఐపీఎల్‌లో వైభవ్ సిక్సర్ల మోతను టీవీల్లో చాలా స్పష్టంగా చూశానని చెప్పిన నరసింహారావు ఐర్లాండ్ పిచ్‌లపై ఈ కుర్రాడు తనదైన స్టైల్‌లో రెచ్చిపోవడం ఖాయం అని జోస్యం చెప్పారు. అక్కడి వికెట్లు కాస్త స్లోగా ఉంటాయని పేస్ బౌలర్లు కూడా పెద్దగా లేకపోవడం వైభవ్‌కు బాగా కలిసి వస్తుందని ఆయన గుర్తుచేశారు. అక్కడ ఎలాంటి ఇబ్బంది లేకుండా స్వేచ్ఛగా బ్యాటింగ్ చేసుకునే ఛాన్స్ ఉందన్నారు. అయితే ఇంగ్లాండ్ టూర్‌లో మాత్రం అసలైన సవాల్ ఎదురవుతుందని అక్కడి వాతావరణం పిచ్ పరిస్థితులు ఎప్పటికప్పుడు మారిపోతాయని హెచ్చరించారు. బంతి గాల్లో ఎక్కువగా స్వింగ్ అవుతుంది కాబట్టి అక్కడ కొంచెం జాగ్రత్తగా ఆడితే ఈ కుర్రాడికి తిరుగుండదని ఆయన సూచించారు.ఈ కుర్రాడి బ్యాటింగ్ స్టైల్ చూస్తుంటే తనకు వెస్టిండీస్ లెజెండ్ గ్యారీ సోబర్స్ గుర్తొస్తున్నాడని నరసింహారావు ప్రశంసల వర్షం కురిపించారు. బ్యాట్ పట్టుకునే విధానం బంతిని అంచనా వేసే తీరు అచ్చం సోబర్స్ లాగానే ఉన్నాయని కితాబిచ్చారు. దేవుడు ఇచ్చిన ఇంత మంచి టాలెంట్‌ను కాపాడుకోవాలంటే సచిన్ టెండూల్కర్ లాగా ఎప్పుడూ సింపుల్‌గా ఉండాలని సలహా ఇచ్చారు. ఫిట్‌నెస్ విషయంలో క్రమశిక్షణతో ఉంటూ ఎంత క్రేజ్ వచ్చినా నేల మీదే ఉంటే భవిష్యత్తులో సూపర్ స్టార్ అవ్వడం పక్కా అని అన్నారు. ప్రతి పిచ్‌కి తగ్గట్లుగా ఆటను మార్చుకుంటే వైభవ్‌ను ఆపడం ఎవరి తరం కాదని ఆయన ఎంతో నమ్మకంగా చెప్పారు.గతంలో ఇండియా ఐర్లాండ్ రెండు దేశాల తరఫున ఆడిన నరసింహారావుకు ఇప్పుడు ఒక అరుదైన గౌరవం దక్కనుంది. జూన్ 28న జరిగే రెండో టీ20 మ్యాచ్‌కు ముందు ఆయన స్థానిక మైదానంలో ప్రత్యేకంగా బెల్ మోగించనున్నారు. ఇది తనకు ఎంతో ఎమోషనల్ మూమెంట్ అని మూడు దశాబ్దాలుగా ఐరిష్ క్రికెట్‌తో ఉన్న అనుబంధాన్ని ఆయన గుర్తుచేసుకున్నారు. ఇదే పర్యటనలో ఉన్న టీమ్?ఇండియా వైస్ కెప్టెన్ తిలక్ వర్మకు కూడా నరసింహారావు గతంలో కోచింగ్ ఇవ్వడం విశేషం. ఏదేమైనా పదిహేనేళ్ల వయసులో వైభవ్ అరంగేట్రం కోసం యూరోప్ మొత్తం ఎదురుచూడటం నిజంగా గ్రేట్ అని ఫ్యాన్స్ మురిసిపోతున్నారు.


# ఖమ్మంపై వరంగల్ వారియర్స్ విజయం



టీజీ20 క్రికెట్ లీగ్‌లో భాగంగా అన్విత ఖమ్మం ఏసెస్- వరంగల్ వారియర్స్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్?లో వరంగల్ వారియర్స్ ఘన విజయం సాధించింది. 203 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన వరంగల్ బ్యాటర్లు, 18.5 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 208 పరుగులు చేసి విజయాన్ని అందుకున్నారు. ముఖ్యంగా హర్షిత్ చౌదరి ఆట బుధవారం జరిగిన మ్యాచ్‌కు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఖమ్మం ఏసెస్ 19.2 ఓవర్లలో 202 పరుగులకు ఆలౌట్ అయింది. జట్టు తరఫున మయాంక్ గుప్తా, మికిల్ జైస్వాల్ అర్ధ శతకాలతో రాణించి భారీ స్కోరు నమోదులో కీలక పాత్ర పోషించారు. అయితే చివర్లో వరంగల్ బౌలర్లు వరుస వికెట్లు పడగొట్టడంతో ఖమ్మం ఇన్నింగ్స్‌కు బ్రేక్ పడింది. ఖమ్మం ఇన్నింగ్స్‌లో ఓపెనర్ వాఫీ కచ్చీ 17 పరుగులు చేసి ఔటయ్యాడు. మరోవైపు మయాంక్ గుప్తా బాధ్యతాయుతంగా ఆడి 54 పరుగులు సాధించాడు. హిమతేజ 23 పరుగులు చేయగా, ప్రతీక్ రెడ్డి 20 పరుగులతో జట్టుకు హెల్ప్ చేశాడు. మధ్య ఓవర్లలో మికిల్ జైస్వాల్ దూకుడుగా ఆడుతూ కేవలం 22 బంతుల్లోనే 54 పరుగులు చేసి బౌలర్లపై ఎదురుదాడికి దిగాడు. ఖమ్మం కెప్టెన్ సీవీ మిలింద్ 11 పరుగులకే వెనుదిరిగాడు. అనంతరం వరంగల్ బౌలర్లు మ్యాచ్‌పై పట్టు సాధించారు. విశాల్ యాదవ్ ఖాతా తెరవకుండానే ఔటవ్వగా, విద్యానంద రెడ్డి 6, సాయి వెంకట్ ధాత్రక్ 2, మహేశ్ విప్పర్ల 1 పరుగుకే పెవిలియన్‌కు చేరారు. వేద్‌రెడ్డి అమిస్తాపురం 5 పరుగులతో అజేయంగా నిలిచినా, జట్టును మరింత ముందుకు తీసుకెళ్లలేకపోయాడు. వరంగల్ బౌలింగ్‌లో మహ్మద్ అబ్దుల్ మాలిక్, అభిషేక్ చెరో మూడు వికెట్లు తీసి ఖమ్మం బ్యాటింగ్‌ను దెబ్బతీశారు. క్రాంతి పల్లెపాటి రెండు వికెట్లు దక్కించుకోగా, మదస్సర్ హుసేన్ ఒక వికెట్ సాధించాడు.203 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన వరంగల్ వారియర్స్‌కు ఆరంభంలోనే కొన్ని వికెట్లు కోల్పోయినా, హర్షిత్ చౌదరి ఒంటిచేత్తో మ్యాచ్‌ను మలుపుతిప్పాడు. ఆరంభం నుంచే దూకుడుగా ఆడిన అతడు ఖమ్మం బౌలర్లకు ఎలాంటి అవకాశం ఇవ్వలేదు. బౌండరీలు, భారీ సిక్సర్లతో ప్రేక్షకులను అలరించాడు. హర్షిత్ చౌదరి కేవలం 62 బంతుల్లోనే అజేయంగా 121 పరుగులు చేశాడు. అతడి ఇన్నింగ్స్‌లో 11 ఫోర్లు, 7 సిక్సర్లు ఉన్నాయి. ఒక దశలో మ్యాచ్ ఖమ్మం వైపు వెళ్లేలా కనిపించినా, హర్షిత్ తన దూకుడుతో పరిస్థితిని పూర్తిగా మార్చేశాడు. చివరి వరకు క్రీజులో నిలిచి వరంగల్‌కు విజయాన్ని అందించాడు. మరోవైపు రుషికేశ్ సిసోడియా 27 పరుగులు చేసి హర్షిత్‌కు మంచి సహకారం అందించాడు. మిగతా బ్యాటర్లు పెద్దగా రాణించకపోయినా, హర్షిత్ సూపర్ సెంచరీతో వరంగల్ లక్ష్యాన్ని సునాయాసంగా చేరుకుంది. ఇంకా ఏడు బంతులు మిగిలి ఉండగానే వరంగల్ విజయరేఖ దాటడం విశేషం. ఖమ్మం బౌలర్లలో సాకేత్ ధాత్రక్ రెండు వికెట్లు సాధించాడు. సీవీ మిలింద్, మహేశ్ విప్పర్ల, వేద్‌రెడ్డి తలో వికెట్ పడగొట్టారు. అయితే హర్షిత్ చౌదరిని నిలువరించడంలో మాత్రం విఫలమయ్యారు.

# సరికొత్త చరిత్ర సృష్టించిన రొనాల్డో

ఫుట్‌బాల్ క్రీడలో రికార్డుల రారాజు, పోర్చుగల్ స్టార్ ఆటగాడు క్రిస్టియానో రొనాల్డో మరో అరుదైన మైలురాయిని అందుకుని చరిత్ర సృష్టించాడు. 'ఫీఫా వరల్డ్ కప్ 2026' టోర్నమెంట్‌లో భాగంగా మంగళవారం ఉజ్బెకిస్థాన్‌తో జరిగిన గ్రూప్-కె లీగ్ మ్యాచ్‌లో రొనాల్డో అదరగొట్టాడు. ఈ మ్యాచ్‌లో రెండు గోల్స్ సాధించడం ద్వారా ప్రపంచకప్ చరిత్రలోనే అత్యధిక వయసులో ఒకే మ్యాచ్‌లో రెండు గోల్స్ చేసిన ఆటగాడిగా రొనాల్డో సరికొత్త ప్రపంచ రికార్డును తన పేరిట లిఖించుకున్నాడు. వయసు కేవలం అంకె మాత్రమేనని, తనలోని సత్తా ఇంకా తగ్గలేదని ఈ ప్రదర్శనతో ఆయన మరోసారి నిరూపించాడు. అంతేకాకుండా, 40 ఏళ్ల మైలురాయిని దాటిన తర్వాత ఒక ఫీఫా ప్రపంచకప్ మ్యాచ్‌లో రెండు గోల్స్ చేసిన ప్రపంచంలోనే మొట్టమొదటి ఆటగాడిగా కూడా రొనాల్డో నిలిచాడు. జూన్ 23, 2026 నాటికి రొనాల్డో వయసు 41 సంవత్సరాల 138 రోజులు. హ్యూస్టన్‌లోని ఎన్ఆర్‌జీ స్టేడియంలో కిక్కిరిసిన అభిమానుల మధ్య జరిగిన ఈ పోరులో పోర్చుగల్ తరఫున బరిలోకి దిగిన రొనాల్డో ఆట ప్రారంభమైన 6వ నిమిషంలోనే మొదటి గోల్ చేసి జట్టు ఖాతా తెరిచాడు. ఆ తర్వాత మ్యాచ్‌పై పట్టు బిగిస్తూ 39వ నిమిషంలో వ్యక్తిగత రెండో గోల్ సాధించి జట్టుకు స్పష్టమైన ఆధిక్యాన్ని అందించాడు. ఈ క్రమంలోనే ఆరు వేర్వేరు ఫీఫా ప్రపంచకప్ ఎడిషన్లలో (2006, 2010, 2014, 2018, 2022, 2026) గోల్స్ చేసిన ప్రపంచంలోని ఏకైక ఆటగాడిగా తన పాత రికార్డును తానే తిరిగి రాసుకున్నాడు. రొనాల్డో కంటే కేవలం ఒక్క రోజు ముందు, అంటే జూన్ 22న అర్జెంటీనా స్టార్ ఆటగాడు లయనల్ మెస్సీ ఈ రికార్డును నెలకొల్పడం విశేషం. ఆస్ట్రియాతో జరిగిన గ్రూప్-జె మ్యాచ్‌లో మెస్సీ అద్భుతమైన ఆటతీరుతో రెండు గోల్స్ చేశాడు. ఆ సమయంలో మెస్సీ వయసు 38 సంవత్సరాల 363 రోజులు. అయితే, మెస్సీ సృష్టించిన ఈ సరికొత్త రికార్డు ఆనందం కనీసం 24 గంటలు కూడా గడవక ముందే, రొనాల్డో 41 ఏళ్ల వయసులో ఉజ్బెకిస్థాన్‌పై రెండు గోల్స్ బాది మెస్సీ రికార్డును తిరగరాశాడు. అలాగే, ఉజ్బెకిస్థాన్‌పై చేసిన ఈ రెండు గోల్స్ ద్వారా రొనాల్డో తన దేశం తరఫున మరో ఆల్‌టైమ్ రికార్డును సొంతం చేసుకున్నాడు. ప్రపంచకప్ చరిత్రలో పోర్చుగల్ తరఫున అత్యధిక గోల్స్ చేసిన ఆటగాడిగా ఆయన అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్నాడు. రొనాల్డో ఇప్పటివరకు ఆడిన 24 ప్రపంచకప్ మ్యాచ్‌ల్లో మొత్తం 10 గోల్స్ సాధించాడు. అంతకుముందు పోర్చుగల్ ఫుట్‌బాల్ దిగ్గజం యుసేబియో 1966 ప్రపంచకప్ ఒకే ఎడిషన్‌లో 9 గోల్స్ చేసి దశాబ్దాలుగా అగ్రస్థానంలో కొనసాగాడు. తాజా మ్యాచ్‌తో రొనాల్డో ఆ రికార్డును అధిగమించాడు. ఈ మ్యాచ్‌లో రొనాల్డోకు మరో గోల్ చేసే అవకాశాలు వచ్చినప్పటికీ దురదృష్టవశాత్తు అది సాధ్యపడలేదు. ఒకవేళ ఆయన మూడో గోల్ కూడా చేసి ఉంటే, ప్రపంచకప్ చరిత్రలో అత్యధిక వయసులో 'హ్యాట్రిక్' (ఒకే మ్యాచ్‌లో మూడు గోల్స్) చేసిన ఆటగాడిగా కూడా ప్రపంచ రికార్డు సృష్టించేవాడు. కానీ ఆ రికార్డు మాత్రం ప్రస్తుతం లయనల్ మెస్సీ పేరిటే భద్రంగా ఉంది. ఈ 2026 వరల్డ్ కప్‌లోనే జూన్ 16న అల్జీరియాతో జరిగిన మ్యాచ్‌లో మెస్సీ అద్భుతమైన హ్యాట్రిక్ సాధించాడు. ఆ సమయంలో మెస్సీ వయసు 38 సంవత్సరాల 357 రోజులు. ఈ టోర్నమెంట్‌లో పోర్చుగల్ జట్టు ఊహించిన విధంగానే విశ్వరూపం ప్రదర్శించింది. ఉజ్బెకిస్తాన్‌ను 5-0 గోల్స్ తేడాతో ఓడించింది. తమ మొదటి మ్యాచ్‌లో డీఆర్ కాంగోతో 1-1తో డ్రా చేసుకుని నిరాశపరిచిన పోర్చుగల్, ఈ మ్యాచ్‌లో మాత్రం ఆది నుంచే పూర్తి ఆధిపత్యం ప్రదర్శించింది. ఈ భారీ విజయం వల్ల పోర్చుగల్ గ్రూప్ దశలో తన స్థానాన్ని సుస్థిరం చేసుకోవడమే కాకుండా రన్ రేట్‌ను భారీగా పెంచుకుంది.మ్యాచ్ ప్రారంభమైన 6వ నిమిషంలోనే పోర్చుగల్ ఖాతా తెరిచింది. జోయావో కాన్సెలో అందించిన లో-క్రాస్ పాస్‌ను రొనాల్డో ఏమాత్రం తప్పు చేయకుండా గోల్‌గా మలిచి జట్టుకు 1-0 ఆధిక్యాన్ని అందించాడు. ఆ తర్వాత 17వ నిమిషంలో నూనో మెండిస్ ఒక అద్భుతమైన ఫ్రీ-కిక్‌ను నేరుగా టాప్ కార్నర్‌లోకి పంపి పోర్చుగల్ ఆధిక్యాన్ని 2-0కి పెంచాడు. 39వ నిమిషంలో బ్రూనో ఫెర్నాండెజ్ ఇచ్చిన పాస్‌ను అందుకున్న కెప్టెన్ రొనాల్డో, ఉజ్బెకిస్తాన్ డిఫెన్స్‌ను ఛేదిస్తూ కీపర్ నెమటోవ్‌ను దాటించి తన వ్యక్తిగత రెండో గోల్ కొట్టాడు. దీంతో మొదటి సగం ముగిసే సమయానికే పోర్చుగల్ 3-0తో తిరుగులేని ఆధిక్యంలో నిలిచింది.



# ఇంగ్లండ్‌తో సిరీస్ కు సూర్యవంశీకి నో ఛాన్స్!



ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 విజయానంతరం తొలి మ్యాచ్ ఆడేందుకు టీమిండియా సిద్ధమైంది. రెండు టీ20ల సిరీస్ కోసం ఐర్లాండ్ పర్యటనకు వెళ్లిన టీమిండియా శుక్రవారం తొలి మ్యాచ్ ఆడనుంది. శ్రేయస్ అయ్యర్ సారథ్యంలో టీమిండియా మంగళవారమే ఐర్లాండ్ ఫ్లైట్ ఎక్కింది. ఈ సిరీస్‌తో టీమిండియా ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2027 రోడ్ మ్యాప్ మొదలవ్వనుంది. టీ20 ప్రపంచకప్ 2026 గెలిపించిన సూర్యకుమార్ యాదవ్‌తో పాటు పలువురు ఆటగాళ్లు ఈ సిరీస్‌కు దూరం కాగా.. ఐపీఎల్ స్టార్లకు అవకాశం దక్కింది. జస్‌ప్రీత్ బుమ్రా, మహమ్మద్ సిరాజ్, హార్దిక్ పాండ్యాలకు ఈ సిరీస్ నుంచి విశ్రాంతి కల్పించారు. టీమిండియా టీనేజ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీతో పాటు సూర్యన్ష్ షెడ్గేలు అంతర్జాతీయ క్రికెట్‌లోకి అరంగేట్రం చేసేందుకు సిద్ధమయ్యారు. ముఖ్యంగా 15 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ కోసం యావత్ క్రికెట్ ప్రపంచం ఆసక్తిగా ఎదురు చూస్తోంది. శుక్రవారం జరిగే తొలి మ్యాచ్‌తోనే అతను అరంగేట్రం చేస్తాడని అంతా అనుకుంటున్నారు. కానీ టీమిండియా వికెట్ కీపర్ సబా కరీమ్ మాత్రం వైభవ్ సూర్యవంశీ అవసరం ఇప్పుడే టీమిండియాకు లేదని అభిప్రాయపడ్డాడు. స్టార్ స్పోర్ట్స్ షోలో మాట్లాడుతూ..ఇంగ్లండ్‌తో సిరీస్ ఆడే తుది జట్టును ప్రకటించిన సబా కరీమ్.. వైభవ్ సూర్యవంశీని విస్మరించాడు. ప్రపంచకప్ గెలిచిన జట్టులో సభ్యులుగా ఉన్న అభిషేక్ శర్మ, సంజూ శాంసన్‌లనే ఓపెనర్లుగా కొనసాగించాడు. ఇషాన్ కిషన్‌ను నెంబర్ 3లోకి తీసుకున్న సబా కరీమ్.. నాలుగో స్థానంలో నయా కెప్టెన్ శ్రేయస్ అయ్యర్‌ను ఎంపిక చేశాడు. వైస్ కెప్టెన్ తిలక్ వర్మ ఐదో స్థానంలో తీసుకోగా.. స్పిన్ ఆల్‌రౌండర్‌గా అక్షర్ పటేల్‌ను ఎంచుకున్నాడు. ప్రసిధ్ కృష్ణ, హర్షిత్ రాణా, అర్ష్‌దీప్ సింగ్‌లను పేసర్లుగా ఎంచుకున్న సబా కరీమ్.. స్పెషలిస్ట్ స్పిన్నర్‌గా వరుణ్ చక్రవర్తిని తీసుకున్నాడు. పేస్ ఆల్‌రౌండర్‌గా శివమ్ దూబేకు అవకాశం కల్పించాడు. వైభవ్ సూర్యవంశీని సబా కరీం విస్మరించడం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశమైంది.

Printed, published and edited by Makam Gangadhar H. No. 11-5-565, Bhagyalaxmi Towers, Venkateswara Colony, saroornagar, Ranga Reddy Dist. 500 035. T. GOwened by Makam Gangadhar and Printed at Ratna Graphics, H. No. 2-3-703/7, Tirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500013 T. G.H. No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Rangareddy Dist. 500 035. T. G. Editor & Managing Director : Makam Gangadhar +919393446188, PRGI No. TGTEL/2026/A1889